
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 26 ఆగస్టు 2023





టిడ్కో గృహాల పంపిణీపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని లే అవుట్లలో టిడ్కో ఇళ్ల ప్లాట్ల మీద సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కమిషనర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ రుణాలు మంజూరుకు మెప్మా విభాగానికి పలు సూచనలు జారీ చేశారు. బ్యాంకు లోన్‌కు అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరును సులభతరం చేయాలని సూచించారు. టిడ్కో ఈ.ఈ., డీ.ఈ.ఈ.హౌసింగ్ విభాగ సిబ్బంది, లు, మెప్మా విభాగం పీడీలు ఉన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

సంక్షోభంలో వ్యవసాయ రంగం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివద్ధి పనుల పేరుతో రైతుల నుంచి బలవంతంగా కొన్ని లక్షల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడం వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్‌మాల, భారత్ మాల పేర్లతో రాష్ట్ర వ్యాప్తంగా రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం కోసం వేల ఎకరాల భూములను రైతుల నుంచి గుంజుకుంటున్నారన్నారు. ఎస్ ఈజడ్ ఏర్పాటు, పైపు లైన్లు నిర్మాణం పేరుతో, ఇలా ఒకటి కాదు.. ప్రస్తుతం కొత్తగా విద్యుత్ పంప్డ్ స్టోరేజ్ పేరుతో , విండ్, సోలార్ పేరుతో కొన్ని వేల ఎకరాల భూమిని రైతుల నుంచి స్వాధీనం చేసుకున్నారన్నారు. గ్రామ సభలు, సమావేశాలు నిర్వహించకుండా , రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహించకుండా ఒక్క రాయలసీమ ప్రాంతంలైన అనంతపురం, కర్నూలు జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా రైతుల నుంచి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. రైతుల నుంచి బలవంతంగా స్వాధీనం చేసుకొన్న భూములను ప్రభుత్వాలు అంబానీకి, అదాని వంటి పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నాయన్నారు. దీని వల్ల వ్యవసాయ రంగం కుదేలవుతుందన్నారు. 2013 భూ సేకరణ చట్టం మేరకు, మార్కెట్ విలువ ప్రకారం, అందుకు నాలుగు రెట్లు రైతులకు పరిహారంగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వారికి పింఛన్ అందజేయాలన్నారు. చట్టబద్ధంగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, పరిహారం అందించే రీతిలో ప్రభుత్వం పని చేయాల న్నారు. అభివద్ధి అంటే ప్రజలకు భాగస్వామ్యం ఉండాలన్నారు. అభివద్ధి పేరుతో కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టడం తప్ప మరొకటి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం రైతుల భూములను స్వాధీనం చేసుకున్న సమయంలో 2013 చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు నాలుగు రెట్లు అధికంగా నగదు చెల్లించాల్సిందేనన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం లెక్క చేయకుండా రైతులను పోలీసులతో బెదిరించి కేసు నమోదు చేసి భూము లను గుంజుకోవడం ఆపడం లేదన్నారు. గత ప్రభుత్వ హాయంలో గానీ, ఈ ప్రభుత్వ హయాంలో గానీ రైతుల నుంచి తీసుకున్న భూములను అభివద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. ఎస్‌ఈజెడ్‌లు, పరిశ్రమలు, ఇండస్ట్రియల్ కారిడార్‌లు, గ్రోత్ సెంటర్లు పేరుతో దాదాపుగా రెండున్నర లక్షల ఎకరాల భూములను ప్రభుత్వాలు స్వాధీనం చేసుకున్నారన్నారు. భూములు స్వాధీనం చేసుకున్న ప్రాంతాల్లో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించిన దాఖలాలు లేవన్నారు. ఎక్కడ పరిశ్రమలు స్థాపించకుండా, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించకుండా , ఉపాధి కల్పన చేయకుండా ఇన్ని వేల ఎకరాల భూములను ఏమి చేస్తారని ఆయన ప్రశ్నించారు. దాదాపు 26 వేల ఎకరాల్లో ఏర్పాటు చేసిన వాన్‌పిక్, సత్యసాయి జిల్లాలో 8వేల 500 ఎకరాల్లో నాలెడ్జ హబ్ ఏర్పాటు చేసేందుకు భూములు తీసుకుంటే ప్రస్తుతం అక్కడ ఏమి లేదన్నారు. వ్యవసాయాన్ని దెబ్బతీసి, పరిశ్రమలు స్థాపించకపోతే రాష్ట్రం ఎక్కడ అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశ్నించారు. కేవలం రియల్‌ఎస్టేట్ వారి కోసమే రాష్ట్రంలో రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని గ్రామాలను యూనిటిగా తీసుకొని ప్రతి రైతు సర్వే నెంబర్‌ను చేర్చి కరువు ప్రాంతంలోని అందరికి పరిహారం అందజేయాలన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీలు అందజే యాలన్నారు. తిరిగి పంటలు పండించేందుకు సహకారం అందజేయాలన్నారు. వర్షాకాలం అయినప్పటికీ విద్యుత్ కోతలు తీవ్రంగా ఉన్నాయన్నారు. పంటలకు నీటి సరఫరా చేసే మోటార్లుకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో అవి పనిచేయకపోవడం, రైతులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారన్నారు. ఇటువంటి ఘటనలు రాష్ట్రంలో దాదాపుగా పది ప్రాంతాల్లో జరిగాయన్నారు. ఇక విద్యుత్ ఛార్జీలు ప్రజలు మోయలేని విధంగా భారంగా ఉన్నాయన్నారు. 3 నెలల్లో విద్యుత్ ఛార్జీలు రెటింపు అయ్యాయన్నారు. మూడు రకలా ఛార్జీలను ప్రభుత్వం వసూలు చేస్తుందన్నారు. విద్యుత్ కోతలను అరికట్టాలని, ఛార్జీలను తగ్గించాలన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

28న సదస్సులు

2000 సంవత్సరంలో బషీర్‌బాగ్ ప్రాంతంలో విద్యుత్ ఛార్జీల తగ్గించాలని చేస్తునన ఆందోళన కారులపై జరిగిన కాల్పుల నేపథ్యంలో సంస్మరణంగా ఈ నెల 28న వామపక్షాల ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు వి శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుంచి సెప్టెంబరు 4వ తేది వరకు దేశ వ్యాప్తంగా ధరల పెంపును వ్యతిరేకిస్తూ నిరుద్యోగ సమస్యపై సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిలువుదోపిడికీ వ్యతిరేకంగా సమరభేరీ మోగించాలని పిలుపు నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ స్థాయిలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ సాగర్‌మాల పేరుతో, క్రిష్ణాపట్నం పోర్టుకు రహదారులు నిర్మించేందుకు జిల్లాలో భూములను కోల్పోయిన అనేక మంది రైతులున్నారన్నారు. భారత్‌మాల పేరుతో జిల్లాలోని తొమ్మిది మండలాల్లో,45 గ్రామాల్లో రైతాంగం 980 ఎకరాల భూమిని కోల్పోతున్నారన్నారు. వీరంతా చిన్నా,సన్నకారు రైతులు మాత్రమే అన్నారు. వారికి ప్రభుత్వం మార్కెట్ రేటుకు నాలుగు రెట్లు అధికంగా పరిహారం చెల్లించకుండా నామమాత్రంగా పరిహారం అందజేసి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అటువంటి రైతులందరిని ఐక్యపరిచి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని , వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అందుకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే సిపిఎం ఆందోళనకు సిద్ధంగా ఉందన్నారు. ఈ నెల 30వ తేది నుంచి 4వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

లాభాల బాటలో సహకార బ్యాంకులు

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర సహకార బ్యాంకుల అభివద్ధికి సీఈఓలు చిత్తశుద్ధితో పనిచేసి లాభాలబాటలో నడపాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరు కేంద్ర సహకార బ్యాంకులో ఉమ్మడి 13 జిల్లాల డిసిసి బ్యాంకుల సిఇఒల రెండు రోజుల సదస్సును ఆయన ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వివిధ హోదాల్లో పనిచేసి రైతులు, ప్రజలతో సత్సంబంధాలు కలిగిన సహకార బ్యాంకుల సీఈవోలకు పూర్తి పరిజ్ఞానం ఉంటుందని, వీరంతా భవిష్యత్తులో మరిన్ని గొప్ప నిర్ణయాలు తీసుకొని సహకార బ్యాంకుల బ్యాంకుల అభివద్ధికి కషి చేయాలని పిలుపునిచ్చారు. ఒక్కొక్క జిల్లాలో ఈ కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేసుకోవడం వల్ల అందరూ కలిసి బ్యాంకుల అభివద్ధికి నిర్ణయాలు తీసుకుని అవకాశం కలుగుతుందని, ఇది మంచి పరిణామ మన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకార రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆయన ఆలోచన విధానం, చేపడుతున్న కార్యక్రమాల వల్ల నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకులు లాభాల బాట పట్టాయని చెప్పారు. సహకార చట్టాలను సవరణ చేసి ఆప్కాబ్, డిసిసిబి జనరల్ బాడీలో బ్యాంకింగ్, ఆడిటింగ్ రంగాల్లో నిష్ణాతులైన వారిని సభ్యులుగా చేర్చి, వారి సూచనలు, సలహాల మేరకు సులభతరంగా రైతులకు రుణాలు మంజూరు చేయడం, బ్యాంకింగ్ కార్యకలాపాలు మెరుగుపరచడం వంటి చర్యలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. సహకార రంగానికి ఒక బ్రాండ్ ఉండాలని సరికొత్త లోగోను కూడా రూపొందించామని, ఇటీవలే ఈ లోగోను ముఖ్యమంత్రి ఆవిష్కరించి సంతప్తి వ్యక్తం చేసినట్లు మంత్రి చెప్పారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్న బ్యాంకులకు తమ ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయాలతోనే ఎన్నో ఏళ్లుగా నష్టాలు చవిచూసిన కర్నూలు, కడప సహకార బ్యాంకులు లాభాల బాట పట్టాయని, ఏలూరు బ్యాంకును కూడా గాడిలో పెట్టేందుకు ప్రయత్నాలు చేపట్టినట్టు మంత్రి స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా డిజిటలైజేషన్

సరికొత్త ఆలోచనలు, నూతన టెక్నాలజీతో సహకార బ్యాంకుల్లో అనేక సంస్కరణలు చేపడుతున్నట్లు ఆప్కాబ్ చైర్ పర్సన్ ఝాన్సీరాణి వెల్లడించారు. ఈ-ఆఫీసు, ఈ స్టాంపింగ్, ఆన్లైన్ సర్వీసులు ఇలా అన్ని డిజిటల్ ప్లాట్ ఫామ్ పై బ్యాంకు కార్యకలాపాలు చేపడుతున్నట్లు చెప్పారు. దేశంలోని సహకార బ్యాంకును అగ్రస్థానంలో నిలిపేలా అందరి సహకారంతో కషి చేస్తున్నామన్నారు. పెట్రోల్ బంకులు, గోడౌన్ల ఏర్పాటులో ముందున్నామన్నారు. పల్లె పల్లెకి సహకార బ్యాంకుల సర్వీసులను విస్తరించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆమె చెప్పారు. రైతులకు 24 గంటల్లో పంట రుణాలు మంజూరు చేసేలా బ్యాంకు డిజిటలైజేషన్ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎన్ డి సి సి బ్యాంక్ చైర్మన్ శ్రీ కామిరెడ్డి సత్యనారాయణ కోరారు. పారదర్శకంగా, ఎక్కడా రాజీ పడకుండా ప్రతిభ కలిగిన ఉద్యోగులను ఎంపిక చేసుకుని రైతులకు నాణ్యమైన సేవలందిస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం రెండు మొబైల్ ఎటిఎంలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. పొదుపు మహిళలకు సంబంధించి రూ 2.50 కోట్ల మెగా చెక్కును అందజేశారు. ఈ కాన్ఫరెన్స్ లో ఆప్కాబ్ ఎండి శ్రీనాథ్ రెడ్డి, ఆప్కాబ్ సీజీఎం రాజయ్య, నాబార్డ్ జనరల్ మేనేజర్ జయ కన్నన్, నెల్లూరు డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సీఈఓ శంకర్ బాబు, డి సి ఓ సుధా భారతి, 13 జిల్లాల సహకార బ్యాంకుల సీఈఓలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

రోడ్ల నాణ్యతపై చర్చకు సిద్ధం : వైసిపి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రోడ్ల నాణ్యతలపై బహిరంగ చర్చకు టిడిపి నాయకులు సిద్ధమా అంటూ అంటూ వైసిపి నాయకులు సవాల్ విసిరారు. ఇటీవల ఎస్‌సి సెల్ అధ్యక్షులు తోటపల్లిగూ డూరు మండలం, కామాక్షినగర్ గ్రామంలో నిర్మించిన అంతర్గత రహ దారులు నాసిరకంగా ఉన్నాయంటూ విమర్శలు చేశారు. ఈ విమర్శలను శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపి ఎస్‌సి సెల్ నాయకలు ఎంబేటీ వీరరాఘవులు, దారా రాజేష్, హరికష్ణ, మనోహర్, ధనంజయ్, ఈదూరు నరేంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ రోడ్లు నాసిరకంగా నిర్మించినట్లు ఎలా ధ్రువీకరిస్తారని వారు ప్రశ్నించారు. అభివద్ధి ఎవరి హయాంలో జరిగిందో ప్రజలకు తెలుసన్నారు. అ భివద్ధి అంటే రోడ్లపై రోడ్లు వే యడం కాదని వారు ఏద్దేవా చేశారు. టిడిపి ప్రభుత్వ పాలనలో నాసిరకంగా రోడ్లు నిర్మాణా లు చేపట్టి రూ. కోట్లు దోచుకొ న్న విషయం అందరికీ తెలుసుకున్నారు. అభివద్ధి అంటే పారిశుధ్యం, మంచినీటి సర ఫరా, సంక్షేమ పథకాలు కూడా ఉంటాయిన టిడిపి నాయకులు తెలుసుకోవాలన్నారు.

పారామెడికల్ ఆఫీసర్లకు సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా లెప్రసీ,టిబి, ఎయిడ్స్ అధికారిగా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ ఖాదర్ వలీ తన ఛాంబర్‌లో ఆ శాఖల సంబంధిత జిల్లాలోని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లతో, అసిస్టెంట్ పారామెడికల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేవం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా లెప్రసీ సర్వే,చికిత్సలు అందజేస్తున్న తీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. ఈ జిల్లా న్యూక్లియర్స్ మెడికల్ ఆఫీసర్ చేజర్ల సురేంద్రబాబు ,డి.ఎఫ్.ఐ.టి.కోఆర్డినేటర్ సతీష్ , ఫిజియోథెరపిస్టులు ఉన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్ బాబురెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ రైతుల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తున్నదన్నారు. ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు రైతులకు వర్తించడం జరుగుతుందని, ఈ విషయం పై జిల్లాలోని రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తి చేసి రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణలో భాగంగా డ్రోన్ విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 18 మందికి డ్రోన్ పైలెట్స్ గా శిక్షణ ఇచ్చామని, మరి కొంత మందికి శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ధాన్యం సేకరణలో భాగంగా రవాణా, హమాలీ ఛార్జీలు జిల్లాలో ఇంకా చెల్లించాల్సి వుందని, వాటిని త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా పెరటి మొక్కలను పంపిణీ చేసేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఎరువుల కొరత లేదన్నారు. నేడు ధాన్యానికి గిట్టుబాటు ధర కంటే ఎక్కువ ధర మార్కెట్ లో లభిస్తున్నందున రైతులు సంతోషంగా వున్నారన్నారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయానికి అవసరమైన సలహాలు సూచనలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడం జరుగుచున్నదని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ యం. హరి నారాయణన్ మాట్లాడుతూ, గ్రామ, మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో సూచనలు, సలహాలను పరిగణలోనికి తీసుకుని జిల్లా స్థాయిలో చర్చించి ప్రభుత్వానికి నివేదించి , అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ పంటకాలాల్లో తప్పనిసరిగా ఈ క్రాప్ ద్వారా రైతులు తమ పంటలను నమోదు చేసుకోవాలన్నారు. పకతి వైపరీత్యాలు, ధాన్యం కొనుగోలు, రాయితీపై విత్తనాలు, సున్నా వడ్డీ పంటల రుణాలు, పంటల భీమా, ఎరువులు, పురుగు మందుల సబ్సిడీ ఈ క్రాప్ డేటా ద్వారానే రైతులు పొందగలరన్నారు. ఈ క్రాపు నమోదులో వ్యవసాయ అధికారులతో పాటు రైతులు కూడా అంతే బాధ్యత ఉండాలన్నారు. జాయింట్ కలెక్టర్ శ్రీ కూర్మనాథ్ మాట్లాడుతూ, రైతులు నష్టపోకుండా పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో నూటికి నూరు శాతం ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి ప్రక్రియ పూర్తి చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఈక్రాప్ బుకింగ్ నమోదులో క్షేత్ర స్థాయిలో పొరపాట్లుకు తావులేకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా ఇప్పటినుండే అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. తొలుత జిల్లాలో వ్యవసాయ దాని అనుబంధశాఖలైన ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, మైక్రో ఇరిగేషన్, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఆయా శాఖల ద్వారా రైతుల సంక్షేమానికి, అభివద్ధికి చేపడుతున్న కార్యక్రమాల వివరాలను గత వ్యవసాయ సలహా మండలి సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై వివరించారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ యూనివర్సిటీ విశ్వ బోర్డు మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, ఉద్యాన శాఖాధికారి ఎం.వి. సుబ్బారెడ్డి, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వర రావు, మార్క్ ఫెడ్ డి.ఎం పవన్, ఎల్డిఎం టి. శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, ఏ.పి.ఎం.ఐ.పి పిడి శ్రీనివాసులు, ఏ.డి. మార్కెటింగ్ అనిత కుమారి, ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ, మత్స్య శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిరంజన్‌బాబు రెడ్డి




క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి కాకాణి

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-నెల్లూరు

మనుబోలు మండలం వడ్లమూడి గ్రామ సమీపంలో ఇస్లాంపేట రోడ్డు వద్ద జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం మనుబోలు మండలం చెరుకుమూడి గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు పొదలకూరు లో వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా, వడ్లమూడి గ్రామం వద్ద ట్రాక్టర్ ప్రమాదానికి గురికాగా స్వల్ప గాయాల పాలైన వారిని కసుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెద్ద గాయాలైన వారిని జిజిహెచ్‌కి తరలించారు. సమాచారం తెలిసిన వెంటనే మంత్రి హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ భగవంతుడి దయవల్ల ప్రాణాపాయం తప్పిందని, క్షతగాత్రులు అందరికీ మెరుగైన వైద్య సేవలు అందించి, క్షేమంగా వారి గ్రామానికి చేర్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అవసరమైన స్కానింగ్ లు చేసి వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. చిన్నపాటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి కూడా శస్త్ర చికిత్సలు చేసేందుకు వైద్యులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మంత్రి వెంట సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర, ఆర్డిఓ మలోల, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీ సునంద, వైద్యులు ఉన్నారు.



ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కమిషనర్

జగనన్న కాలనీల పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన మేరకు అదనపు కార్మికులను నియమించుకుని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ విభాగం అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. జగనన్న కాలనీల నిర్మాణ పనుల పురోగతిపై హౌసింగ్ విభాగం, నగర పాలక సంస్థ అధికారులతో స్థానిక వెంకటేశ్వరపురంలోని లే అవుట్ ను కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. జగనన్న కాలనీ లే అవుట్లలో అవసరమైన మంచినీటి కుళాయిలు కనెక్షన్లు, విద్యుత్ మీటర్ల ఏర్పాటు, రోడ్ లెవెలింగ్ పనులు, పెయింటింగ్, ఇతర నిర్మాణాలు వంటి మౌలిక సదుపాయాలు, ఇతర వసతులను కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, కాంట్రాక్టర్లు, అధికారులను కమిషనర్ ఆదేశించారు. వందశాతం నిర్మాణ పనులు పూర్తయిన గహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. రూఫ్ నిర్మాణం పూర్తయిన గహాలకు పొదుపు పథకం ద్వారా వడ్డీ లేని రుణాన్ని అందించి, ఫినిషింగ్ పనులను పూర్తి చేయాలని, త్వరితగతిన గహాలను లబ్ధిదారులకు అప్పగించాలని కమిషనర్ సూచించారు. అదేవిధంగా స్థానిక కాలనీ నిర్మాణ సమయం నుంచే ప్రజలకు అందుబాటులో ఉండేలా బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని కమిషనర్ సూచించారు. విద్యుత్తు, వీధి దీపాలు, సి.సి కెమెరాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు, పచ్చదనం, ఆహ్లాదకరమైనటువంటి వాతావరణం,మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గహాలను కేటాయించనున్నామని హౌసింగ్ కార్పొరేషన్ ఈ.ఈలు, డి.ఈలు, ఏ.ఈ.లు, ఉన్నారు.

బంగారు నాణేలు స్వాధీనం

ప్రజాశక్తి -పొదలకూరు : జిల్లాలో హాట్ టాపిక్ గా మారిన చిట్టేపల్లి చెంబులో బంగారు నాణేల గుట్టును పొదలకూరు పోలీసులు చేధించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో నెల్లూరు రూరల్ డిఎస్పి పి.వీరాంజనేయరెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డిఎస్పి వీరాంజనేయ రెడ్డి మాట్లాడుతూ మే నెల7న చిట్టేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన వరుణ్, అజిత్ , స్థానిక గిరిజనులలైన సుబ్రహ్మణ్యం కుందేళ్లు వేట సాగిస్తుండగా చూడ్డానికి వెళ్లారు. అక్కడ వరుణ్, అజిత్ కి తాము కూర్చోనున్న రాయి కింద ఇత్తడి చెంబు కనిపించిందని దాన్ని అజిత్ సోదరుడైనటువంటి అమరాన్ ను పిలిచి పగలగొట్టించారు. అందులో ఉన్న బంగారు నాణేలు తీసి ఒక ప్లాస్టిక్ కవర్లో ఉంచుకొని, చేతబడి భయంతో ఆ చెంబును చెర్లో పడేశారన్నారు. ఇందులో వరుణ్ కి ఎటువంటి వాటా ఇవ్వకపోవడంతో వరుణ్ , వాళ్ళ అక్క సాయంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో తాము లోతుగా విచారించగా అజిత్, అమరన్ ఇందులోని నాణేలను ప్యూరిటీ చెకింగ్ కోసం అమరన్ అత్తగారి వూరైనా చెన్నైకి తీసుకెళ్లి చేయించారు. అది బంగారుదని తేలడంతో వారికి తెలిసిన వారి ద్వారా నెల్లూరు చిన్న బజార్లో ఓ వ్యాపారి వద్ద ఇది తమ పూర్వీకులు నుంచి వున్న నాణేలు చెప్పి మూడు దఫాలుగా 490 గ్రాముల నాణేలు కరిగించారు. వీటితో 21 సవర్ల బంగారు, 9 లక్షల రూపాయల నగదును పొందారు. నాలుగు రక్షల రూపాయల నగదు వారి భార్య అకౌంట్లో వేసి,మిగిలిన ఐదు లక్షల రూపాయలతో జైలో కారు, ఆటోని కొనుగోలు చేశారు. లక్ష రూపాయల నగదుతో అప్పులు తీర్చుకున్నాడు. మిగిలిన 280 గ్రాములు నాణేలుదాచి ఉంచారు. నిందితుల వద్ద నుంచి 21 సవర్ల బంగారు ఆభరణాలు, 280 గ్రాముల నాణేలు, 4 లక్షల నగదు, ఒక జైలో వాహనం,ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు. అన్నదమ్ములైన అజిత్,అమరన్ , మేనత్తకొడుకైన వెంకటేష్ పై ట్రెజర్ – ట్రోవ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. అలాగే ప్రాచీన దేవాల యాలు, కట్టడాలు ఉన్న గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది నిధి నిక్షేపాల కోసం త్రవ్వకాలు జరిపే అవకాశాలు ఉన్నాయన్నారు. అటువంటి సంఘటనలు కరిగితే తక్షణమే తమ దష్టికి తేవాలని వెల్లడించారు. సిఐ సంగమేశ్వర రావు ,ఎస్సై కరిముల్లా ఉన్నారు.



‘స్పందన’ ఫిర్యాదులకు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలో స్పందన వేదిక ద్వారా అందుకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషనర్ వికాస్ మర్మత్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానిక మెడికవర్ ఆసుపత్రి వెనక వైపున డ్రైను కాలువ సమస్యతో పాటు ధనలక్ష్మి పురం, వావిలేటి పాడు ప్రాంతాలకు సంభందించిన “జగనన్నకు చెబుదాం”, స్పందన ఫిర్యాదులను కమిషనర్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం అందించి పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 17/3 ఆకుతోట హరిజన వాడ వార్డు సచివాలయాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయం పరిధిలోని ప్రజలకు స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న ఉచిత వైద్యం, మందుల పంపిణీ, రక్త పరీక్షలు తదితర సేవలపై అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. సచివాలయంలో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు – నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమంతప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ



క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

- మున్సిపల్ వైస్‌చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యమని అభిరామ్ ఆసుపత్రి ఎండి ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కె.వి.శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని ఎన్‌ఆర్‌ఓ డిగ్రీ కళాశాల మైదానంలో ఎంజిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జ్ఞాపకార్థంగా ఎంజిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత క్రీడలలో రాణించాలన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడాస్ఫూర్తితో టోర్నమెంట్‌లో ఆటలు ఆడాలని, ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి చూపితే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని వారికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ కౌన్సిలర్ శివ కోటారెడ్డి, స్థానిక నాయకులు కొండా వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్, వెంగల్ రెడ్డి, కోనూరు పణి కష్ణారెడ్డి, కొప్పోలు చిన్నపరెడ్డి, తోకల వెంకటేశ్వర్లు, మట్టి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-సంగం : వైఎస్‌ఆర్ కంటి వెలుగు ఆధ్వర్యంలో, స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి నెల్లూరు వారి సౌజన్యంతో, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, అంజని ప్రథమ చికిత్సాలయం సహకారంతో దువ్వూరు గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆప్తమాలజిస్టు ప్రవీణ్ మాట్లాడుతూ వైఎస్‌ఆర్ కంటి వెలుగు అవ్వాతాతలకు వరం లాంటిదని, వైఎస్‌ఆర్ కంటి వెలుగు పథకం కింద దువ్వూరు గ్రామంలోని అందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు అందజేయడం జరుగుతుందన్నారు. చాలామంది సరైన అవగాహన లేక అంధత్వానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ప్రభుత్వం ఇచ్చే పథకాలను ఉపయోగించుకొని శాశ్వతంగా అందత్వాన్ని దూరం చేసుకోవాలని ఆయన కోరారు. ఇంకా శుక్లాలు, రెటీనా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారిని గుర్తించి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంజనీ ప్రథమ చికిత్సలయం వ్యవస్థాపకులు మాలకొండ శ్రీహరిబాబు, స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి పిఆర్ఒ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తొలగింపు ఓట్లపై సమీక్ష

ప్రజాశక్తి-సంగం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లయి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వి.సుధాకర్ రావు శుక్రవారం మండలంలో తొలగింపు ఓట్లపై తహశీల్దార్ నాగరాజుతో సమీక్ష నిర్వహించారు. తొలగించిన ఓటర్లకు సంబంధించి ఓటర్ లిస్ట్‌ను పరిశీలించి తొలగింపునకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 జనవరి నుండి ఇప్పటివరకు ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 3,195 ఓట్లు డిలీట్ అయ్యాయని తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో డిలీట్‌అయిన ఓట్లకు సంబంధించి వివరాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. అన్ని పరిశీలించి కలెక్టర్‌కు రిపోర్టు అందజేస్తామన్నారు.

వృద్ధురాలి ఆత్మహత్య

ప్రజాశక్తి-సంగం : సంగం సమీపంలో బీరాపేరు బ్రిడ్జి వద్ద వాగులో దూకి తరుణవాయికి చెందిన వెంకమ్మ అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మృతదేహం నీళ్లలో తేలి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనారోగ్య కారణాలతో మృతి చెంది ఉండొచ్చని అనుమాన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా దేవిరెడ్డి



ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి మండలానికి చెందిన దేవిరెడ్డి హర్షవర్ధన్ రెడి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నియమించారు. తనకు జిల్లాస్థాయిలో పదవి రావడానికి ఎంతో కృషి చేసిన వాళ్ళకి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు ఇంత అవకాశం ఇచ్చిన పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఉదయగిరి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మేకపాటి అభినవరెడ్డి, కలిగిరి జెడ్‌పిటిసి పాలూరి మాల్యాద్రి రెడ్డి, కాటం రవీందర్ రెడ్డి ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

ట్రై సైకిళ్లు వితరణ



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం నివాసులు బి.ఎస్.ఎన్.గుప్తా 27వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కోడలు ఉషా నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ బి.సతీష్ - డాక్టర్ పి.ఉషారాణి దంపతులు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉషా నర్సింగ్ హోమ్‌లో శుక్రవారం 12 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ వితరణ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ దినేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ విజయ్ భాస్కర్, రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ డాకారపు.రవి ప్రకాష్, డాక్టర్ కె.మాధవ రెడ్డి, డాక్టర్ సతీష్, అత్త మామయ్య పాదర్తి వెంకటేశ్వర్లు- ప్రమీల, అమ్మానాన్న సేవాసంస్థ అధ్యక్షుడు, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, పలుస్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొని డాక్టర్ బి.సతీష్ -డాక్టర్ పి ఉషారాణి దంపతులను అభినందించారు. దివ్యాంగులు తమకు ట్రై సైకిళ్లు వితరణ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతుభరోసా కేంద్రం ప్రారంభం



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని జమ్మవరం గ్రామంలో రూ.21.80 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రైతు భరోసా కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు. రైతులు రైతు భరోసా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయనవెంట ఎఎస్‌పేట మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

జగనన్న కాలనీలకు కళ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : నూతన గహ నిర్మాణాలతో జగనన్న కాలనీలకు కళ కలుగుతోందని కోవూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పెద్దూరు మంగల కట్ట వద్ద గల ఎస్.ఎస్.ఆర్.బీసీ కాలనీలో పేదల కోసం నిర్మిస్తున్న వైఎస్‌ఆర్ జగనన్న కాలనీలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దె ఇళ్లలో ఏళ్ల తరబడి అవస్థలు పడ్డ అక్కచెల్లెమ్మలకు రూ.లక్షల విలువైన స్థిరాస్తి ఉచితంగా సమకూరుతోందన్నారు.

పలుచోట్ల వరలక్ష్మి వ్రతం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలం చుంచులూరులో ఇంద్రాక్షంభిక అమ్మవారి తిరునాళ్లలో భాగంగా శుక్రవారం తిరుమంజనం, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం నారికేల ఫలాభిషేకం, చందనాభిషేకం, కుంకుమార్చన సామూహిక వరలక్ష్మీ వ్రతం, అమ్మవారిని గ్రామపుర వీధులలో ఊరేగించారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను దేవస్థాన ప్రధాన అర్చకులు సామవేద శిరోమణి మురళీ కృష్ణమాచార్యులు ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి బుచ్చిరెడ్డిపాలెం : శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం,రెండవ శ్రావణ శుక్రవారం పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం నాడు దేవస్థానంలో 100 మంది ముత్తైదువులుచే ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, దంపతులు, పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, తిరుమూరు సుప్రజా గుమ్మా రఘు రామయ్య, అములూరు విమల, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరలక్ష్మీవ్రతం సందర్భంగా శుక్రవారం మండలంలోని పలు ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాలలో మహిళలు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాలలోని రామాలయాలు, గ్రామదేవతల ఆలయాలలో వరలక్ష్మీ వ్రత పూజలతో ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని జెఆర్‌పేట ఆలయంలో ఆర్యవైశ్యులు నిర్మించిన కోదండరామ ఆలయం, అన్నపూర్ణ సమేతా శివాలయం, జ్వాలాముఖి అమ్మవారి ఆలయాలలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర ఆలయంలో కలిశ స్థాపన చేసి సాంప్రదాయంగా మహిళలు వరలక్ష్మీ వ్రతం కుంకుమార్చన పూజలు చేయించారు.

కార్మికుల వేతనాలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఉదయగిరి

స్వచ్ఛ భారత్ పంచాయతీ కార్మికుల వేతనాలు పెండింగ్ బకాయిలు చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు గడ్డం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఒ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులకు 9 నెలలు, పంచా యతీ కార్మికులకు 7 నెలలు, పర్మినెంట్ ఉద్యోగులకు 11 నెలల వేతనాలను ఇంతవరకు రాని మొండి బకాయిలను చెల్లించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఉదయం లేవగానే నిత్యం పంచాయతీ పారిశుధ్యంలో ఉండే కార్మికులు వారి కుటుంబ దుర్భర స్థితిలో గడుపుతున్నారని ఎన్ని నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎటువంటి చర్య లేకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుత నిత్యావసరాలు కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వేతనాలు చెల్లించి, ప్రభుత్వం నుండి కార్మికులకు రావాల్సిన నూనె సబ్బులు యూనిఫారం అందించి, డిపిఒ ఆదేశాల మేరకు 2022-2023 ఉత్తర్వులను మంజూరు చేయాలన్నారు. ప్రతినెలా వేతనాలు అందేలా వారాంతరం సెలవులు ప్రకటించాలన్నారు. విధులు నుండి తొలగించిన ఇద్దరు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విధ్యులను బహిష్కరించడం జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రమణయ్య చిన్నమ్మి, బాబు, శేఖర్, లాజర్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

మోసగించారు సారూ..

- పోలీస్ స్టేషన్ ఎదుట వృద్ధుడి ఆవేదన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



తనను హాస్పిటల్‌కు తీసుకెళ్తున్నానని చెప్పి తనకు సంబంధించిన 22సెంట్ల పొలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కొత్తూరు పంచాయతీ 7వ మైలుకు చెందిన 80ఏళ్ల వృద్ధుడు నెట్రంబాక రమణయ్య ఆవేదన చెందాడు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం బాధితుడు నెట్రంబాక రమణయ్య మీడియాతో మాట్లాడుతూ తనకు సంబంధించిన 22 సెంట్ల భూమిని తన అన్న కుమారుడు అయినటువంటి నెట్రంబాక వెంకట శేషయ్య భార్య కళ్యాణి పేర్లతో తనకు తెలియకుండా ఆసుపత్రికని చెప్పి తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, సదరు బాధితుడు నెట్రంబాక రమణయ్య ఆవేదన వ్యక్తపరిచారు. తనకు ఇద్దరు కుమారులు ఒక కూతురు, వాళ్ళ పిల్లలు ఉన్నారని వాళ్లకు చెందాల్సిన ఆస్తిని అక్రమంగా కొట్టేయాలని సదరు వ్యక్తులు చూస్తున్నారని, తనకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. వీరికి ఇందుకూరుపేట మండల సిపిఎం మండల అధ్యక్షులు మైపాటి కోటేశ్వరరావు మద్దతుగా నిలిచి అధికారులను ప్రశ్నించారు.

మాట నిలబెట్టుకున్న ఎంఎల్ఎ నల్లపరెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



గడపగడపకు మన ప్రభుత్వంలో కోవూరు నియోజక వర్గ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని కొత్తూరు వైసిపి నేత కైలాసం శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డ్రెయినేజీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కొత్తూరు సచివాలయం 1, 2లో ఇచ్చిన మాట ప్రకారం రూ.40 లక్షలతో రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేశామన్నారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.33లక్షలతో నాలుగు బోర్లు వేయించామని తెలిపారు. రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం సచివాలయం సెప్టెంబర్ 15న నాటికి పూర్తవుతుందని తెలిపారు. అదేవిధంగా సచివాలయం, ఆర్.బి.కె, విలేజ్ హెల్త్ సెంటర్ రూ.1.2 కోట్లతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. తమ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సహకారంతో తమ నాయకత్వంలో కొత్తూరు గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని తెలిపారు. తమ గ్రామా అభివృద్ధి కోసం తోడ్పడిన ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లేబూరు వెంకరెడ్డి, అతిపాటి శరత్, వాకటి మహేష్, మేనాటి రాంబాబు, తూర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ముత్తుకూరు

27వ తేదీన జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని వ్య.కా.సం. జిల్లా ఉపాధ్యక్షులు నక్కా రాధయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక శ్రామిక భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం ముత్తుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు బ్రహ్మదేవి సెంటర్లో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికులు తరలివస్తారన్నారు. ఉపాధి హామీ చట్టంపై చర్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాబోవు రోజుల్లో వ్యవసాయ కార్మికులందరినీ ఐక్యం చేయాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ కూలీలపై ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఆసాది మల్లమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుంపల ఏడు కొండలు, మండల నాయకులు పెద్దపూడి వెంకయ్య, ఎస్‌కె.సలాం, పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు





గంబుషియా చేపలు వదులుతున్న సిబ్బంది

ప్రజాశక్తి-ఉదయగిరి

దోమల నివారణకు నీటి నిల్వ ప్రాంతాలలో మలేరియా సబ్ యూనిట్ అధికారులు గంబుషియా చేపలను వదిలారు. ఈ సందర్భంగా ఎస్ జి నౌషద్ బాబు మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి ఈ హుస్సేనమ్మ ఆదేశాల మేరకు ఉదయగిరి సబ్ యూనిట్ పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శుక్రవారం బాలాజీ నగర్‌లో కీటక జనిత వ్యాధులు నిర్మూలనలో భాగంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో గంబుషియా ఫిష్‌లను వదలడం జరిగిందన్నారు. దీనివల్ల కీటక వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, ఫైలేరియా మొదలు వ్యాధుల బారిన పడకుండా దోమలను లార్వాదశలోనే గంబుషియా ఫిష్‌లు లార్వాలను ఆహారంగా తినేస్తుందని తద్వారా కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చూడవచ్చని నీటి నిల్వలపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఇఒ వెంకటసుబ్బయ్య, హెచ్‌ఇ శ్రీనివాసులు, ఎంపిహెచ్ఎలు రబ్బాని, నూర్జహాన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంపసముద్రంలో 'డ్రైడే ఫ్రైడే'

ప్రజాశక్తి-మర్రిపాడు : జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు మండలంలోని కంప సముద్రం గ్రామ సచివాలయం పరిధిలో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నీరు నిల్వ ఉన్న నీటి గుంటలలో గంభూ సియ చేపలనువదిలారు. దీని వలన కీటక జనీత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల బారిన పడకుండా కాపాడవచ్చన్నారు. దోమలు లార్వాదశలోనే ఉన్నప్పుడు గంభూషియ చేపలు ఆహారంగా తీసుకుంటాయని తెలిపారు. దానివల్ల లార్వా అభివృద్ధి చెందదన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ కల్పన, ఆరోగ్య మండల విస్తరణాధికారి కొండారెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషాద్, జావిద్, జగన్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

గాజుల కుటుంబానికి అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రజల దాహార్తిని తీర్చిన గాజుల సిరాజుద్దీన్ కుటుంబానికి యువ నాయకులు షర్ఫుద్దీన్‌కు స్థానికులు అభినందనలు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని దేవలాల గడ్డ ప్రజలు గత కొద్ది నెలలుగా తాగునీరు లేక అనేక ఇబ్బంది పడుతున్నా విషయం తెలుసుకున్న వైసిపి యూవ నాయకులు షేక్ గాజుల షర్ఫుద్దీన్ తన సొంత నిధులతో ఉచితంగా రెండు మంచినీటి ట్యాంకర్లతో తాగునీరు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత గ్రామస్తులు సమస్యలతో బాధపడుతుంటే చూస్తూ ఉండలేక అధికారుల చుట్టూ తిరగలేక తానే స్వయంగా తన తండ్రి గాజుల సిరాజుద్దీన్ జ్ఞాపకార్థం రెండు మంచినీళ్ల ట్యాంకులను ఏర్పాటు చేశామన్నారు. దేవలాల గడ్డలో ఏ వీధిలో అయితే తాగునీరు లేదో అక్కడ చిన్న డ్రమ్ములు ఏర్పాటు చేసి నీరు నింపుతామన్నారు. ఆ బజార్‌లో ఉండే మహిళలకు తాగునీరు అందేవిధంగా చూస్తామన్నారు. అనంతరం దాహార్తిని తీసిన గాజుల కుటుంబానికి ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



నీరు అందిస్తున్న దృశ్యం

లింగంగుంటలో పొలంబడి

ప్రజాశక్తి అనంతసాగరం

మండలంలోని లింగంగుంటలో పొలంబడి కార్యక్రమాన్ని శుక్రవారం మండల వ్యవసాయ అధికారి పి.శ్రీధర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో లింగంగుంట అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.నాగేంద్ర, పొలంబడి రైతులు పాల్గొన్నారు.



యాప్‌లో పేర్లు నమోదు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో యాప్‌లో మండలంలోని 5సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు ఉండే ప్రతి ఒక్కరూ నమోదై ఉండడంతో పాటు వారు చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్ లేదా ఆన్‌లైన్‌లో ప్రతి ఒక్కరూ నమోదై ఉండే బాధ్యత టీచర్లపై ఉందని మండల విద్యాశాఖ అధికారి -1 షేక్ మస్తాన్‌వలీ తెలిపారు. శుక్రవారం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, జగనన్న మనబడి నాడు-నేడు, జగనన్న విద్యా కానుకలపై క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల వివరాలను తీసుకుని వారి సమాచారం సేకరించి తప్పనిసరిగా పాఠశాలలలో లేదా ఓపెన్ స్కూల్స్‌లో వారిని నమోదు చేయించే విధంగా బాధ్యత తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మనబడి నాడు-నేడు పనులు జరుగుతున్న పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు రికార్డులు పూర్తి చేసే విధంగా సహకారం అందించాలన్నారు. జగనన్న విద్యా కానుక వస్తువులు ఏయే పాఠశాలలకు ఎన్నెన్ని ఇచ్చాము.. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇచ్చామా.. లేదా.. ఇంకా ఏయే పాఠశాలలకు ఏం కావాలో సమాచారం సేకరించాలని సూచనలిచ్చారు.



కలెక్టర్‌ను కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : బాబూ జగ్జీవన్‌రామ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ హరినారాయణన్‌కు శుక్రవారం సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదిగల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాటిపర్తి రఘు, వెంకట్రావు, పలిగిల వెంకట రమణ య్య, కొంగి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం నివాసులు గణేశం.హజరత్ రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వారి కుమారులు గణేశం.అజయ్ కుమార్ రెడ్డి, గంగిరెడ్డిలు సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో బుడంగుంట గిరిజన ప్రాంతంలోని పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు గణేశం.అజయ్ కుమార్‌రెడ్డి, గంగిరెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, షేక్.షఫీ పాల్గొన్నారు. నేటి దాతలు జి.అజయ్ రెడ్డి, గంగిరెడ్డిలు మాట్లాడుతూ వారి తండ్రి జి.హజరత్ రెడ్డి మూడో వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

నేషనల్ అవార్డుకు ఆత్మకూరు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు పట్టణానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదివే సారా.వెంకట్ విగ్నేష్ అనే విద్యార్థి గత రెండేళ్లుగా జుజెట్స్ గేమ్‌లో తర్ఫీదు పొందుతూ జిల్లా రాష్ట్రస్థాయి అవార్డులను అందుకోగా నేడు నేషనల్ స్పోర్ట్స్ డే అవార్డుకు ఎంపిక కావడంతో వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు వారి శిక్షకులు, బంధుమిత్రులు విద్యార్థిని అభినందిస్తూ సంతోషం వ్యక్తపరిచారు. పట్టణంలోని 20 వార్డులో నివసించే ఎంఇఒ తోట శ్రీనివాసులు అమ్మమ్మ పద్మావతమ్మల మనవడైన సారా.వెంకట విగ్నేష్‌కు ఈ నేషనల్ అవార్డుకు ఎంపిక కావడంతో వాళ్ల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వారి ఇంటి వద్ద సన్నిహితులు బంధుమిత్రులు కలిసి వెంకట్ విగ్నేష్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ దీవెనలు అందించారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జుజెట్స్ గేమ్‌లో నేషనల్ అవార్డుకు విగ్నేష్ ఎంపికవడంపై వారి శిక్షకుడు వాసు మాట్లాడుతూ ఈ విద్యార్థుల్లో ఉన్న ఆసక్తిని వారి కుటుంబ సభ్యులు తనతో ప్రస్తావించిన సమయంలో గత రెండేళ్లుగా ఈ బాలుడికి ప్రత్యేక శిక్షణ ఇచ్చానని తన శిక్షణతో పాటు ఈ బాలుడు ఉన్న అపారమైన ఆసక్తి కారణంగా వెంటనే ఈ ఆటను నేర్చుకోవడంతోపాటు అవార్డులు తెచ్చుకునే నైపుణ్యం తెచ్చుకున్నాడని 29వ తేదీన నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా నెల్లూరులో జరిగే కార్యక్రమంలో జిల్లా మంత్రి ద్వారా ఈ అవార్డు ప్రదానం ఉంటుందని వాసు తెలిపారు. ఈ అవార్డుతో పాటు అంతర్జాతీయ అవార్డ్స్ తెచ్చేందుకు కూడా బాలుడికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ బాలుడికి ఉన్న ఆసక్తితో వారి కుటుంబ సభ్యులు ఇటువంటి శిక్షణ ఇవ్వడం ఇతనికి ఇన్ని అవార్డులు రావడం ఆత్మకూరు పట్టణవాసులుగా ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు. 29వ తేదీన అవార్డు తెచ్చుకున్న తర్వాత అభినందన సభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్స్ సూరా భాస్కర్ రెడ్డి, పొడమేకుల పెంచల యాదవ్, స్థానిక విద్యా కమిటీ చైర్మన్ మల్లికార్జున, యోగేష్ తదితరులు హాజరయ్యారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా నేషనల్ అవార్డుకు ఎంపికైన సారా.వెంకట్ విగ్నేష్‌కు అభినందనలు తెలుపుతున్న కుటుంబ సభ్యులు తాతయ్య ఉదయగిరిలో ఎంఇఒగా చేస్తున్న తోట.శ్రీనివాసులు అమ్మమ్మ పద్మావతమ్మ, స్థానిక వార్డు కౌన్సిలర్ సురా.భాస్కర్ రెడ్డి, హైస్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ మల్లికార్జున ఈ బాలునికి అభినందన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.



రోడ్డుపక్కనే ఉన్న బావి

పొంచి ఉన్న ప్రమాదం..

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని అంద్రావారిపల్లి నుండి తూర్పు బోయమడుగుల మీదుగా జి.కొండారెడ్డి పల్లికి వెళ్లే దారిలో దిగుడుబావి వద్ద హెచ్చరిక బోర్డు లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని ఆంద్రావారి పల్లి సమీపంలో రోడ్డుకు ఆనుకొని పాడుపడిన బావి ఉంది. దీనికి కంచే ఏర్పాటు చేయక పోవడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు ఏమరి పాటున బావిలో పడే అవకాశం ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే బావి చుట్టు చెట్లు పోలీసు ఉండడం బావి ఎక్కడ ఉందో కనిపించని పరిస్థితి. సంబంధిత అధికారులు రక్షణ గోడ గానీ, సూచిక బోర్డును గానీ ఏర్పాటు చేయాలని ఈ దారిన ప్రయాణించే వ్యక్తులు పేర్కొంటున్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని చౌకిచర్ల పంచాయతీ నుండి మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు సమాధి శ్రీనివాసులు నాయకత్వంలో శుక్రవారం కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. సీనియర్ నాయకులు ఈదూరు సురేష్, వార్డ్ మెంబర్ ఆరని విజయమ్మ, వినీత్, నరసింహ, వెంకయ్య తదితరులు వారి అనుచరులతో టిడిపి పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు అధికార ప్రతినిధి మాతూరు శ్రీనివాసులు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చెముకుల శ్రీనివాసులు, పోలిరెడ్డి అశోక్ రెడ్డి, రామలింగారెడ్డి, గర్తోటి శీనయ్య, నారాయణ, అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : కోవూరు టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా మండల నాయకులతో కలిసి గ్రామంలో ప్రజా పోరుబాట చేపట్టారు. గ్రామానికి చేసిన పోలంరెడ్డి దినేష్ రెడ్డికి మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకి మిక్స్ కాలనీ చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు వైసిపినీ వీడి టీడీపీ మండల నాయకులు ఆధ్వర్యంలో పోలంరెడ్డి దినేష్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. పోలంరెడ్డి దినేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పాత కొత్త అనే బేధాలు లేకుండా సముచిత స్థానం కల్పిస్తామని టిడిపి కుటుంబ సభ్యులుగా అందరం కలిసిమెలిసి పార్టీ గెలుపు కోసం కషి చేద్దామని తెలిపారు. సందర్భంగా పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు వైసిపి ప్రభుత్వంపై అసంతప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రసన్నకుమార్ రెడ్డికి సమస్యలు తెలుపుతుంటే పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నార న్నారు. రైతులను అన్ని విధాల ఆదుకున్న ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమనీ తెలిపారు. వైసిపి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కష్ణ చైతన్య, ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, నాయకులు నక్క రమణయ్య, గుంజి శ్రీనివాసులు, చెక్కా మదన్, బద్వేలు వినీల్ రెడ్డి, వీరేంద్ర చౌదరి, మాజీ ఎంపీటీసీ పట్రా శ్రీనివాసులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

ప్రజాశక్తి

43వ వార్షికోత్సవ

కందుకూరు, కావలి నియోజకవర్గాల ప్రత్యేక అనుబంధం - 8 పేజీలు

Advt Feature





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం 26 ఆగస్టు 2023

43 ఏళ్ల ప్రజా ప్రస్థానం..!

సాధారణం నుంచి.. సాంకేతికత వరకు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రజాశక్తికి సుధీర్ఘ చరిత్ర ఉన్నప్పటికీ 1981లో ప్రజాశక్తి దినపత్రికగా అవతరించింది. కార్మిక, కర్షక, కష్టజీవులు, ఉద్యోగులకు వెన్నుదన్నుగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి ప్రస్థానంలో 43 ఏళ్లు సాగింది. వామపక్ష, ప్రగతి శీలవాదులకు ఎంతో ఉత్సాహం కలిగించే ప్రజాశక్తి వారపత్రిక నుంచి అనేక ఆటుపోట్లను ఎదు ర్కొంటూ ప్రధాన పత్రికలలో ఒకటిగా నిలిచింది. ప్రజాశక్తి ప్రస్థానంలో ప్రజలతోపాటు ప్రజాశక్తి సిబ్బంది, ఉద్యోగుల కృషి ఎంతో ఉంది. ప్రజాశక్తి పత్రికకు తొలి సంపా దకులుగా మోటూరు హనుమంతరావు వ్యవహరించారు. కంపోజింగ్ నుంచి, బుడి బుడి అడుగులతో ప్రారంభమైన ప్రజాశక్తి నేడు విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది ఎడిషన్లతో దిగ్విజ యంగా ముందుకు సాగుతోంది. ఆధునిక యంత్రాలు, సిబ్బందికి నైపుణ్యం, నూతన భవన నిర్మాణాలతో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకుంది. అంచలంచెలుగా సమగ్ర దినపత్రికగా నేడు రాష్ట్రంలో ప్రజల పక్షపాతిగా ప్రజాశక్తి సాగుతోంది.



నెల్లూరు జిల్లాలో ప్రజాశక్తి ప్రస్థానం ఎంతో కీలకం. కేవలం ఒక్క విలేకరితో ప్రారంభమై నేడు అన్ని మండలాల్లో విలేకర్లతో పాటు జిల్లా కేంద్రంలో సిబ్బంది, సబ్ ఎడిటర్లు, కంప్యూటర్లు ఏర్పాటు చేసుకుని నిరంతరం వార్తా వాహిణి కొన సాగి స్తోంది. ప్రజాశక్తి ప్రజల పత్రికగా అనేక ప్రజా ఉద్య మాలకు మద్దతుగా నిలిచింది. అవినీతి, అక్రమాలు, సామా జి కోద్యమాలపై ఎప్పటి కప్పుడు పరి శోధనాత్మక కథనాలు ఇస్తూ అనేక విజ యాలు సాధిం చింది. జిల్లాలో జరిగే రాజకీయ మార్పులు, అవినీతి, కుంభ కోణాలను బయటకు తీసుకొచ్చి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంది. ఎందరో ప్రజాశక్తి సిబ్బంది, పాఠకులు, ప్రకటన కర్తల సహాయ సహకారాలతో 43 ఏళ్లుగా దిగ్విజయ యాత్ర కొనసాగిస్తోంది. నేడు వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ ప్రజాశక్తి నూతన ఒరవడిని అందిపుచ్చుకుంటూ ప్రజల పక్షాల మరింత గట్టిగా తన వాణిని వినిపిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.

నేడు గద్దర్ సంస్మరణ సభ

ప్రజాశక్తి-కందుకూరు :ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ సంస్మరణ సభ దళిత బహుజన సాహిత్య సాంస్కృతిక సేనాని ఆధ్వర్యంలో నేడు కందుకూరు అంబేద్కర్ విగ్రహ కూడలిలో జరగనుంది.ఈ మేరకు నిర్వాహకులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సభలో ప్రజా కళాకారులు విమలక్క, ఏపూరి సోమన్న, జయరాజు,చంద్ర నాయక్,కె.నాంచార్లు , లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొంటారని, ఈసభకు విప్లవ దళిత బహుజన ప్రజలు ప్రజా స్వామికవాదులు మేధావులు రచయితలు కవులు కళాకారులు విద్యార్థులు యువత మహిళలు హాజరై జయప్రదం చేయాలని బి.వెంకటేశ్వర్లు పాలేటికోటేశ్వరరావు ముప్పవరపు కిషోర్ కళ్ళగుంట మోహనరావు గాండ్లహరిప్రసాద్ బూసి సురేష్ పొను గోటిప్రభాకర్ షేక్ గౌస్ బెజవాడ కొండయ్య రావినూతల ముత్తు కసుకుర్తి.మాల్యాద్రి తదితరుల పేర్కొన్నారు.

జనసేన యూత్ లీడర్‌గా పోకల రఘువర్మ (చంటి)

ప్రజాశక్తి-కావలి



కావలి నియోజకవర్గం జనసేన పార్టీ యూత్ లీడర్‌గా పోకల రఘువర్మ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రఘువర్మ మాట్లాడుతూ నేటికీ ఎన్నో ప్రభుత్వాలు అధికారం చేపట్టినా యువత వైపు మాత్రం ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర యువత వలసలు తప్పడం లేదన్నారు. యువత తమ కాళ్లపై తాము నిలబడడానికి ఉన్నత విద్యలు అధిరోహించడానికి ఏ ప్రభుత్వమూ ఎలాంటి సహకారాలు యువతకు అందించడం లేదంటూ ఘాటుగా విమర్శించారు. సొంత కంపెనీలతో, సొంత వ్యాపారాలు వారి తెలివి తేటలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా యువకులకు ఉందన్నారు. అలాంటి యువతకు ఏ పార్టీ భరోసా ఇవ్వనప్పటికీ, జనసేన పార్టీ పెద్ద పీట వేస్తుందన్నారు. అలాంటి యువకు లను ముందుకు నడిపే బాధ్యత తనకు రావడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. రాబోయే నెలలో మొదటి వారం లోపు జనసేన పార్టీ కావలి టౌన్, రూలర్ ఏరియాలలో జనసేన పార్టీ యువత కమిటీని నిర్మించ బోతున్నామని తెలిపారు. జనసేన పార్టీ కావలి నియోజక వర్గంలో అర్ధరాత్రి అయినా ఎటువంటి పరిస్థితులైన ఏ ఇబ్బంది కలిగిన తాను అండగా ఉంటానని హామీనిచ్చారు. ఇలాంటి యూత్ వింగ్‌లో జనసేన పార్టీకి సేవ చేయడానికి తనకు సహాయ సహకారాలు అందించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్‌కు జిల్లా నాయకులకు, నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వైసిపి జిల్లా సెక్రటరీగా చీమల వెంకట రాజా

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సహకారం, సిఫార్సుతో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ గా నియమించినందుకు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జననేత, సంక్షేమభివద్ధి దాత ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్ మోహన్ రెడ్డి కి,శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డికి కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెంది చీమల వెంకట రాజా హదయ పూర్వక కతజ్ఞతలు తెలిపారు.శు క్రవారం ఎంయల్‌ఏ మహీధర్ రెడ్డిని రాజా కలిశారు.తనకి పదవి రావడాని సిఫారస్ చేసిన మహీధర్ రెడ్డికి అభినదనలు తెలిపారు. పార్టీ పురోభివద్ధి కి, పటిష్ఠతకు తన వంతు సాయ శక్తుల కషి చేస్తానని ఈ సందర్భంగా చీమల వెంకట రాజా తెలిపారు.వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అయన అభినందనలు తెలిపారు.ఎంయల్ఏని కలిసినవారిలో వైసిపి నాయకులు తోట్టెంపూడి శ్రీనివాసరావు, దగ్గుమాటి కొటయ్య వున్నారు.



ఎంఎల్ఎ మహీధర్ రెడ్డిని కలిసిన వైసిపి సెక్రటరీ చీమల వెంకట రాజా

ఉపాధి కరువు..!

- పనుల్లేక ఇంటి వద్దే కూలీలు

ప్రజాశక్తి-కావలి రూరల్

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎవరైతే పేదలు ఉన్నారో వారందరు వలస వెళ్లకూడదనే ఉద్దేశం. సంవత్సరానికి 100 రోజులు పాటు రోజు వారి కనీస వేతనం కింద గ్రామంలోనే ఉపాధి కల్పించి వలసలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిబంధనలతో వందలాది మంది కుటుంబాలు పనులు లేక ఇళ్లకే పరిమితమయ్యారు. ప్రతి కుటుంబానికీ ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజులు పని కల్పించడమే ధ్యేయంగా 25 ఆగస్టు 2005వ సంవత్సరంలో ఈ చట్టం చేశారు. ఈ నిబంధనలు కొన్ని కుటుంబాలకు ఇబ్బందిగా మారింది. మండల పరిధిలోని చలంచర్ల గ్రామంలో పెద్దవరం ,చలంచర్ల, పేపర్ల వారి పాలెం గ్రామాల్లో ప్రజలకు గత రెండు నెలల నుంచి ఉపాధి హామీ పనులు లేక ఇటు వ్యవసాయ పనులు లేక ఇళ్ల వద్దనే ఉండడంతో కుటుంబ పోషణ భారంగా మారడంతో ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే ఆ గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.



బాలికలపై మృగాళ్ల దాడులు గర్హణీయం : ఉమెన్స్‌ఫోర్స్

ప్రజాశక్తి-కావలి

కందుకూరు, కోటగడ్డ వీధిలో ఆరేళ్ల బాలికపై ఎస్‌కె మున్వర్ సుల్తానా అత్యాచార ఘోరం మరువక ముందే, వరికుంటపాడులో మూగచెవిటి అయిన ఆరేళ్ల పాపపై అదే ఎస్‌టి కాలనీకి చెందిన మాల్యాద్రి అత్యాచారం చేసిన దుర్ఘటనలు అత్యంత గర్హనీయమని కావలి ఉమెన్స్ ఫోర్స్ ఒక ప్రకటనలో ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ వావీవరసలతో నిమిత్తం లేకుండా పసిబాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు లెక్కలకు అందనంతగా పెరిగిపోతూ ఆడపిల్లలకు ఈ సమాజంలో మాన ప్రాణాలకు దిక్కులేదని నిరూపిస్తున్నాయన్నారు. ఆడపిల్లలకు, వారిని కన్న తల్లితండ్రులకు అభద్రతాభావం రోజురోజుకూ పెరిగి పోతున్నాయన్నారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు తెచ్చినా మానప్రాణ హరణ జరగదని భరోసా ఇవ్వలేనప్పుడు పథకాలన్నీ నిష్ప్రయోజనమన్నారు. “భేటీ బచావో, భేటీ పఢావో” నినాదం శుష్కవాదానికి శూన్యహస్తానికి ప్రతీకగా మారిందన్నారు. దిశ, ఫోక్సో చట్టాలు మానవమృగాలకు ఏమాత్రం భయం కలిగించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

అన్ని నేరాలకూ కారణమైన మద్యపానంపై ప్రభుత్వం అలసత్వం వహించడం, దశలవారీ మద్య నిషేధం ఆచూకీనే లేకపోవడం విచారకరమన్నారు. మహిళా రెజిలర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన బిజెపి, ఎమ్‌పి బ్రిజ్‌భూషణ్‌లపై ఎటువంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోక పోవడం, బిల్కిస్ బానో నిందితులను పక్షపాత ధోరణిలో విడుదల చేసి దురహంకారులను సన్మానించడం వంటి ప్రభుత్వ అలసత్వాలు మృగాళ్ళను ఆడపిల్లలపైకి ఎగదోయడమే అయిందని తెలిపారు. కథువాలో ఏడేళ్ల ఆసిఫా బానో నుండి నిన్నటి వరికుంటపాడులో వికలాంగురాలైన ఆరేళ్ల పసిబాలికపై అత్యాచారం వరకు మహిళలపై ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతూ ‘అత్యాచారభారత్’గా దేశానికి తలవంపులు తెస్తూ, ఆడపిల్లలలో అభద్రతను పెంచడం దారుణమన్నారు.

మణిపూర్‌లో దుశ్శాసన పర్వం నడచి నాలుగు నెలలు అయినా ప్రధాని ఇందాకా మణిపూర్ సందర్శించి, బాధితులను పరామర్శించని నియంతృత్వ ధోరణి మరిన్ని నేరాలను ప్రోత్సహిస్తున్నట్లు కావలి ఉమెన్స్ ఫోర్స్ అభిప్రాయపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో “మద్య నిషేధం విధించాలని” ముఖ్యమంత్రిని మణిపూర్‌కు ప్రధానమంత్రి ఇకనైనా వెళ్లి, బాధితుల్లో భరోసా కలిపించి,” భేటీలపై తమకున్న గౌరవాన్ని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఆడవారిని ఓట్లబ్యాంక్‌గా చూడటం మానాలంటుందని కావలి ఉమెన్స్ ఫోర్స్ బాధ్యులు సి.శారద, (కన్వీనర్), జి.అమరజ్యోతి (కార్యదర్శి), ఎస్.ప్రభావతి,(ఛైర్పర్సన్), పార్వతీ శంకర్(వైస్ ఛైర్పర్సన్)లు పేర్కొన్నారు.

ప్రజాసేవకుడు ఉపాధ్యాయుడు బివి రమణ

- తన సేవకు గుర్తింపుగానే అనేక అవార్డులు

- బివి రమణ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కందుకూరు

బి సుబ్బారావు, మహాలక్ష్మి దంపతులకు పుట్టిన బి.వి రమణ టీచర్‌గా పని చేస్తున్నారు. బాల్యం నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అమ్మ వెల్ఫేర్ సొసైటీ సంస్థ స్థాపించి పేదలకు దుప్పట్లు, గొడుగులు,చెప్పులు, అన్నదాన కార్యక్రమాలు ఉచిత మెడికల్ క్యాంపులు వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. 25 ప్రభుత్వ పాఠశాల లను దత్తత తీసుకొని పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పేన్నులు, జామెంట్రీ బాక్సు లు, ప్యాడ్స్, పెన్సిల్లు, బలపాలు, పేదల విద్యార్థు లకు ఫీజులు కట్టడం, పాఠశాల కాలేజీ, ఇంజనీ రింగ్ కాలేజీ విద్య సంస్థల్లో నైతిక విలువలు గురించి, ప్రాణయోగ ధ్యానశిక్షణ తరగతులు నిర్వహించటం వంటివి చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, భేటీ పడావో బేటీ బచావో స్వచ్ఛభారత్, మాదక ద్రవ్యాల మీద, ఎయిడ్స్ నిరోధక ర్యాలీ నిర్వహించడం జరిగింది. వయోజనులకు వయోజన విద్య కార్యక్రమాలు చేపట్టడం వంటి కార్యక్రమాలు రమణ చేస్తున్నారు. సామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు స్వచ్ఛంద సంస్థలు ఇప్పటి వరకూ 200 అవార్డులు ఇచ్చారు. జిల్లా, రాష్ట్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, లెజెండ్, ఎన్‌టిఆర్ నంది అవార్డులు, సేవా రత్న ,ధార్మిక రత్నం, యోగ రత్నం , ధ్యానరత్న, స్వామి వివేకాన జాతీయ పురస్కారం మొదలగు ఎన్నో అవార్డులను రమణ తీసుకున్నారు. అన్నింటికీ ఆయన శ్రీమతి ఎం సులోచన సైన్స్ టీచరు ఎంతో సహాయ సహకారాలు అందిస్తుంది. ఆమె నాకు ధర్మపత్నిగా దొరకటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని రమణ తెలిపారు. రిటైర్డ్ అయిన తర్వాత ఒక ఆశ్రమం స్థాపించి పేద విద్యార్థులకు విద్య, వైద్యం, వృద్ధుల ఆశ్రమం, యోగ మెడిటేషన్ వంటి కార్యక్రమాలు, నిత్య అన్నదానం చేయాలని తన కోరిక అని రమణ వెలిబుచ్చారు.



రోశయ్య నుంచి అవార్డు అందుకుంటున్న రమణ



విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేస్తున్న బివి రమణ పేదలకు



దుప్పట్లు పంపిణీ చేస్తున్న బివి రమణ

ప్రజాశక్తికి పర్యాయపదం మోటూరు హనుమంతరావు



✍ తెలకపల్లి రవి

మోటూరు హనుమంతరావు విప్లవ జీవితంలో విలక్షణ వ్యక్తిత్వాంశాలూ మదిలో మెదులుతాయి. ప్రజాశక్తి స్థాపన, పరిరక్షణ, నిర్వహణ, విస్తరణ అన్నింటితో ఆయనది అవినాభావ సంబంధం. ఆయన ప్రజాశక్తికి పర్యాయపదం. అక్షరాలను ఆయుధంగా చేసుకున్నారు. సమాజంలోని సమస్యల పొట్టచీల్చి ప్రజాకోణాన్ని ఆవిష్కరించారు. సంపాదకుడుగానూ సారథిగానూ సుదీర్ఘకాలంపాటు ఆయన ఈ పత్రికకు ఆద్యుడూ బాధ్యుడూ కూడా.

1917లో గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా వెల్లటూరులో పేద రైతు కుటుంబంలో పుట్టిన ఎంహెచ్ పాఠశాల దశలోనే స్వాతంత్య్రోద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకున్నారు. 1930 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్రధారి. 1943లోనే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అయ్యారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన ఆ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్రధారి అయ్యారు. కొరటాల సత్యనారాయణతో సహా ఎందరికో పార్టీ సభ్యత్వం ఇచ్చారు. కళా సాహిత్యాల పట్ల ప్రత్యేకాసక్తి గల ఎంహెచ్ ప్రజానాట్యమండలికి మార్గదర్శకుడుగా ప్రజా కళా సృజనకు దోహద పడ్డారు. శ్రీశ్రీ మొదలుకొని నిన్నమొన్నటి యువ రచయితల వరకూ ఎందరితోనో ఆయనకు అనుబంధముంది. జమున మొదలుకొని శారద వరకూ గుమ్మడి నుంచి మాదాల రంగారావు వరకూ భిన్నతరాల నటీనటులు ఆయనకు సుపరిచితులే. వాస్తవానికి ఆయనలో ఆఖరి వరకూ కనిపించని కళాకారుడుండేవాడు. దిగంబర కవిత్వం నిరసన పేరుతో సభ్యతా ప్రమాణాలను కూడా తోసిపుచ్చే కసిత్వంగా తయారై తర్వాత విరసంలోకి పయనం కట్టినప్పుడు జరిగిన చర్చలో ఆయన పాత్ర చాలా కీలకమైంది. సాహిత్యోద్యమంపై మార్క్సిస్టు అవగాహన పేరుతో ఆయన రాసిన పుస్తకం చాలా విలువైంది.

1948లో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుగా ఎన్నికైన ఎంహెచ్ అనేక కీలకమైన తీర్మానాలూ, నివేదికలూ, పత్రాల రూపకల్పనలో ముఖ్య పాత్రవహించారు. నిర్బంధాల, నిషేధాల మధ్య రహస్యంగా పనిచేస్తూ వీర తెలంగాణా సాయుధ పోరాటానికి సహాయ మందించారు.అప్పటి ప్రజాశక్తి పత్రిక ప్రభుత్వ దాడిలో ధ్వంసమైన తర్వాత 'జనత' పత్రిక తీసుకురావడానికి తొలి సన్నాహాలు చేశారు. ఇంతలోనే 1949 మేలో అరెస్టయ్యారు. నరక కూపాలుగా రాక్షసత్వ కేంద్రాలుగా వున్న నాటి జైళ్లలో కూడా వీరోచిత పోరాటాలలో పాల్గొని అమరులైన వారి సరసనే ఆయనా వున్నారు. 1952లో విడుదలైన వెంటనే రేపల్లె నియోజక వర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి అప్పటి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్ర మౌళిపై విజయం సాధించారు. విశాలాంధ్ర కోసం అనేక కరపత్రాలు, పుస్తకాలు రాశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభలో ఉప నాయకులుగానూ బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల పోరాటంలోనూ, తర్వాత కూడా పార్టీ ప్రచారానికి శక్తివంతమైన ప్రచారాయుధాలందించారు. సమైక్య రాష్ట్ర సాధనకై పోరాడుతున్న నాటి సందర్భానికి తగినట్టు 'విశాలాంధ్ర' పత్రికను ప్రారంభించగా 1953 జూన్‌లో ఆయన సంపాదకుడుగా ఎన్నికయ్యారు. నాటి నుంచి అర్ధశతాబ్ది పాటు వెలువడిన పార్టీ పత్రికలన్నింటిలోనూ ఆయన ప్రత్యక్ష పాత్ర వుంది. కారాగారంలో వున్నా రహస్య జీవితంలో వున్నా శాసనసభ్యునిగా వున్నా పార్టీ కార్యదర్శిగా వున్నా విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తి దిన, వార పత్రికలన్నింటికీ ఆయన జీవనాడి అయ్యారు. రాజకీయ విధానాన్ని సూటిగా వివరించడంలోనూ, కమ్యూనిస్టులపై దుష్ప్రచారాలను శక్తివంతంగా తిప్పికొట్టడంలోనూ ఆయనది ఒక గొప్ప వరవడి.

యాభయ్యవ దశకంలో కమ్యూనిస్టులపై కాంగ్రెస్ అనేక నీచాతినీచమైన దాడులకు దిగినప్పుడు దాన్ని అక్షరాయుధాలతో వమ్ము చేయడంలో ఎంహెచ్ పాత్ర మరపురానిది. విశ్వవిద్యాలయాల్లో చదువుకోకపోయినా కుటుంబానికి కూడా పాండిత్య నేపథ్యం లేకపోయినా స్వయం కృషితోనే ఆయన భాషా పాటవం పెంచుకున్నారు. జనంలోంచి వచ్చిన మనిషి గనక మాటకు వుండే తూకం ఆయనకు బాగా తెలుసు. అంతకుముందు మద్దుకూరి చంద్రం కూడా సంపాదకుడుగా సులభ శైలిలో రాస్తాడని పేరున్నా ఎంహెచ్ రాజకీయ వాదోపవాదాలలో నిశితమైన వినూత్న శైలి ప్రవేశపెట్టారు. దానికి ప్రాణం వర్గ చైతన్యం కాగా దాని శక్తి రాజకీయ విధానం. మహాకవి శ్రీశ్రీ కవిత్వంలో తెలుగు భాషను పోరాట భాషగా చేస్తే ఎంహెచ్ కలం రాజకీయ వర్గ చైతన్య భరితమైన భావజాలానికి పద సంపదను సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు పండితులూ అనేక మంది వుండొచ్చు. కాని ఆ భాషను సిద్ధాంత రాజకీయ ప్రచారానికి శక్తిమంతంగా వాడుకోదగిన వారు తక్కువే. ఈ విషయంలో ఎంహెచ్, మాకినేని బసవపున్నయ్య అగ్రగణ్యులు. గ్రామీణ జీవితంలోని సహజ భాషను ప్రాచీన శతకాలు, ఆధునిక సాహిత్యాలలోని భాషా ప్రయోగాలనూ మేళవించారు. దానికి ఆధునికాంగ్ల పోకడలను కలగలిపారు. అన్నిటినీ మించి మార్క్సిస్టు భావజాలాన్ని మేళవించారు. ఈ ప్రయోగాలతో వారు అతి శక్తివంతమైన రాజకీయ భాషను వాడుకలోకి తెచ్చారు. 'తీరు తెన్నులు' పేరుతో ఎంహెచ్ విశాలాంధ్రలో నిర్వహించిన శీర్షిక అప్పట్లో ప్రసిద్ధం. దారీ తెన్నూ అన్న మాట అంతకుముందు ఎక్కువగా వుంటే దాన్ని తీరు తెన్నులుగా ఆయన వాడుకలోకి తెచ్చిన మాటకు మొదట భాషావేత్తలు అభ్యంతరాలు పెట్టారు గాని ఆచరణలో అదే నిలబడిపోయింది.

విశాలాంధ్ర తర్వాత జనశక్తి కాలంలోనూ ఎంహెచ్ కలం పదునైన రచనలే అందించింది. రాష్ట్రంలో సిపిఎంకు ఆయన తొలి కార్యదర్శిగా ఎన్నికై పద్దెనిమిది సంవత్సరాలు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలోనే నక్సలైట్ విచ్ఛిన్నాన్ని సైద్ధాంతికం గానూ నిర్మాణ పరంగానూ ఎదుర్కొని పార్టీని కంటికి రెప్పలా కాపాడేందుకు అగ్రగామిగా నిలిచారు. వాస్తవానికి 1964, 1968 రెండు సందర్భాల్లోనూ రాష్ట్రంలో సిపిఎం పునాదిని పరిరక్షించడంలోనూ, రాజకీయ వైఖరిని చాటిచెప్పడంలోనూ ఆయనదే ప్రథమ పాత్ర. ఈ పోరాట క్రమంలోనే ఆయన భాష పదునెక్కింది. వర్గ నైశిత్యం ఇనుమడించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద అతివాదాలకు ఎడాపెడ ధోరణులని ఆయనే నామకరణం చేశారు. సూత్రబద్ధం, కంకణధారులుగా పనిచేయడం, నికరంగా నిలబడటం, సలాం గొట్టడం వంటి పదాలను ఆయన బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. పడికట్టు పదాలు, కమ్యూనిస్టు పరిభాష అని గేలి చేసే అనేకమంది దాని వెనక వుండే సిద్ధాంత బలాన్ని సహించలేకనే అలా మాట్లాడుతుంటారు. కాని మళ్లీ ఆ పదాలనే పట్టుకు వేళ్లాడుతుంటారు! పదాలమధ్య దీరాలివ్వడం ద్వారా అదనపు భావాన్ని స్ఫురింపజేయడం ఆయన విధానం. 'కష్టజీవుల కడుపు గొట్టడం ప్రజాస్వామ్యమూ, దాన్ని ప్రతిఘటించడం ఫాసిజమూనా?' అన్నప్పుడు వేరే వ్యాఖ్య లేకుండానే భావం చేరిపోతుంది. 'వీర తెలంగాణా యోధులు ఎత్తినవి తెల్ల జండాలు కాదు: ఎర్రజండాలు' వంటి శీర్షికలు రాజకీయంగా ఉర్రూతలూపేవి. 'సంక్షోభంలో సంక్రాంతి', 'యువతరానికి వెలుగుబాట సోషలిజం', 'కారు చీకటిలో కాంతిరేఖలు', 'విశాలాంధ్రలో విషాదఛాయలు' వంటి శీర్షికలన్నీ బాగా ఆకర్షించాయి.

1964, 1966లలో కూడా ఎంహెచ్ మళ్లీ జైలు జీవితం అనుభవించారు. 1975-77 మధ్య ఇందిరాగాంధీ ఎమర్జన్సీ కాలంలో కఠోరమైన రహస్య జీవితం గడిపారు. ఆయనను అరెస్టు చేసేందుకు అప్పటి జలగం వెంగళరావు ప్రభుత్వం వారంటు జారీచేసి ఇంటిగోడపై అతికించి కక్షగట్టి వ్యవహరించింది. వాటన్నిటి మధ్య అజ్ఞాత జీవితం గడుపుతూనే ఆయన అత్యవసర పరిస్థితిపై అక్షరాయుధాలు కురిపించారు. 'అంజి' అన్న చిన్నప్పటి పేరుతో ఇందిరా, సంజయ్‌ల నిరంకుశ పాలనను అపహాస్యం చేసే రచనలు చేశారు. సంజయ్ గాంధీని బాలభానుడని కాంగ్రెస్ నేతలు ఆకాశానికెత్తుతుంటే 'రాజు వెడలె' పేరుతో ఆయన వ్యంగ్య రచన చేస్తూ 'అయితే సాయంత్రం కనిపించదు కదా' అని ప్రశ్నించారు! సెన్సార్ నిబంధనలను ధిక్కరించి ప్రజాశక్తి వారపత్రిక వాటిని ప్రచురించడం అప్పట్లో పెద్ద సంచలనం. మరో వైపున ఆ కాలంలోనే సిపిఎం 'రావు' పేరుతో రాజకీయంగా ఉత్తేజం కలిగించే పలు రచనలతో పాటు రోజెన్ బర్గుల జీవిత కథను ధారావాహికంగా రాసి ప్రచురించారు. 1981 అఖిలపక్ష ఉద్యమం సందర్భంలోనూ అదేవిధంగా ఉత్తేజమిచ్చారు. అదే సంవత్సరం ప్రజాశక్తి దినపత్రిక పున: ప్రారంభమైనప్పుడు రాష్ట్రకార్యదర్శిగానూ, శాసనమండలి సభ్యుడుగానూ వుంటూనే పత్రికా బాధ్యతలు కూడా నిర్వహించాలని పార్టీ చేసిన నిర్ణయాన్ని శక్తివంచనలేకుండా అమలు జరిపారు.

ప్రజాశక్తి దినపత్రికను ప్రజలందరి పత్రికగా తీర్చిదిద్దే సందర్భంలో సమతుల్యత దెబ్బతినకుండా చూసేందుకు ఆయన ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. వాస్తవికత, వార్తా ప్రాధాన్యత, రాజకీయ దృష్టి ఏదీ దెబ్బతినకుండా సమాచారం అందించాలని తాపత్రయపడేవారు. 1984లో ఎన్‌టిఆర్‌ను నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచిన సందర్భంలో సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం నెలరోజులూ దానిపైనే సంపాదకీయాలు రాస్తూ వచ్చారు. మరో వైపున ఆ పోరాటంలో ఉపన్యాసకునిగానూ అన్ని చోట్లా పర్యటించారు. ఆయనెప్పుడూ ఈ ద్వంద్వ బాధ్యతా పోషణ చేస్తూనే వచ్చారు. మరీ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలపై దాడులు, హత్యాకాండలు జరిగినప్పుడు హుటాహుటిన తరలివెళ్ళేవారు. అక్కడ దారుణాన్ని ఖండించి రావడంతో పాటు పత్రికలోనూ రాసేవారు. అందుకే ఆయన సవ్యసాచి. రాజీలేని వర్గ పటిమకు మారుపేరైన ఎంహెచ్, దివాళాకోరు ధోరణులను ఎప్పుడూ సహించేవారు కాదు. 'చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతుంది. బతికిన చేప ఎదురీదుతుంది' అనేది ఆయన తరచూ చేసే ప్రయోగం. పార్టీపై దుష్ప్రచారం చేసేవారినుద్దేశించి 'గాజుకొంపల్లో కూచుని రాళ్లు రువ్వడం' అనేవారు(అద్దాల మేడలో అనకుండా గాజుకొంప అనడం ఆయన జీవద్భాషలో భాగం) 1986లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనా పత్రిక బాధ్యతలను నిర్వహిస్తూ వచ్చారు. ఇంచుమించు అప్పుడే సోవియట్‌లో గోర్బచెవ్ నాయకత్వంలోకొచ్చాక ప్రవేశపెట్టిన దిగజారుడు విధానాలు ఆయనకు చాలా ఆగ్రహావేదనలు కలిగించాయి. వాటిని ఇక్కడ కొందరు ఆకాశానికెత్తుతుంటే ఆయన వాటి ప్రమాదకర పోకడలను గురించి హెచ్చరిస్తూ వచ్చారు. ధర్మరాజు జూదంలో ద్రౌపదితో సహా అన్నింటినీ పణంగా పెట్టినట్టు గోర్బచెవ్ సోషలిజానికే తిలోదకాలిస్తున్నాడని ముందుగా హెచ్చరించిన వారిలో ఆయన ముఖ్యులు. చివరకు 1991 ఆగస్టులో ఆ దేశమే విచ్ఛిన్నమైన తర్వాత కూడా సోషలిజం అజేయమని దృఢంగా ప్రకటించిన ధీమంతుడు ఎంహెచ్.

ప్రజాశక్తి సంపాదకుడు గానే గాక నిర్వాహక సంస్థ కన్వీనర్ గానూ ఎంహెచ్ దానికి సంబంధించిన ప్రతి చిన్న నిర్ణయం లోనూ భాగస్వామిగా వున్నారు. ఏదైనా లోతుగా పరిశీలించి అన్ని కోణాల నుంచీ ఆలోచించి అడుగు వేయడం తప్ప హడావుడి ఆయనకు తెలియదు. మధ్యలో కొంత కాలం చిక్కులెదుర్కొని పత్రిక నాలుగు పేజీలకు తగ్గినా మళ్లీ నిలదొక్కుకుని మరింత విస్తరణ దిశగా ప్రజాశక్తిని నడపడంలో పార్టీ, పత్రిక సహచరులతో పాటు ఆయన పాత్ర ప్రధానమైంది. రాజకీయ పత్రికలు నడపడం కష్టమన్న మాటను పూర్వపక్షం చేస్తూ ప్రజాశక్తి ఈ రోజు తొమ్మిది ఎడిషన్లుగా వెలువడుతున్నదంటే దీని వెనుక ఎంహెచ్ కృషి అమోఘం. పత్రికతో పాటు అందులో పనిచేసే సిబ్బందిని కన్నబిడ్డల్లా ప్రేమిస్తూ వారి కష్టసుఖాలకు ప్రతిస్పందిస్తూ ఆయన అందరికీ పెద్దదిక్కుగా నిలిచారు. మరోవైపున శ్రుతిమించిన స్వార్థంతో దిగజారిన వారిని అంతే గట్టిగా ఈసడించుకున్నారు.

ప్రజా జీవితంలో ప్రమాణాలకు ఆయన పెట్టింది పేరు. ఎన్ని బాధ్యతలు నిర్వహించినా వీసమెత్తు విమర్శలకు ఆస్కారమివ్వకుండా జీవితం గడిపారు. అందుకే ఆయన పట్ల కమ్యూనిస్టులే గాక అన్ని పార్టీల వారూ అమితమైన గౌరవం ప్రదర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోనేగాక దేశవ్యాపితంగానూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సరైన దిశలో నడపడానికి అంకితమైన అగ్రనేతలలో ఆయన ఒకరుగా నిలిచిపోయారు. 1943లో గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మొదలైన ఆయన జీవన ప్రస్థానం అరవయ్యేళ్ల పాటు అదే బాటలో అంకితభావంతో నడిచి 1998లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యత్వం వరకూ సాగింది. ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకుడైన ఎంహెచ్ దాని విస్తరణను కళ్లారా చూసి సంతోషించగలిగారు. ఆయన కుటుంబం యావత్తూ ముఖ్యంగా సతీమణి ఉదయంగారు, కుమార్తెలు డాక్టర్లు టాన్యా, ఉష, అల్లుళ్లు రంగారావు, సుధాకర్ తదితరులందరూ కమ్యూనిస్టు ఉద్యమ పథంలోనే కొనసాగారు. ప్రజాశక్తిని, ప్రజా ఉద్యమాన్ని కుటుంబంగా భావించిన ఎంహెచ్ నుంచి స్ఫూర్తి పొందిన వారంతా ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి దీక్షాబద్ధులై వున్నారు.



విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం కోసం శాసనసభ సభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి అంకమ్మ తల్లి భక్తులు కలిసి ప్రతిష్టాత్మకంగా సెప్టెంబర్ 7వ తేదీన అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా అమ్మవారి పాదాల చెంత ఏర్పాటు చేసే సువర్ణ యంత్రం కోసం కూరపాటి లక్ష్మీనారాయణరెడ్డి, భార్య సునీత గ్రామ బంగారం కోసం నగదు 6,250 అమ్మవారికి భక్తితో కానుకగా సమర్పించారు. ఆవుల మాధవరావు, కొడాలి కోటేశ్వర రావు, కోవూర మాలకొండయ్య, మాదాల మల్యాద్రి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాళ్లు వేసినవారిని శిక్షించాలి : టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు

నారా లోకేష్‌బాబు యువగళం పేరుతో పాదయాత్ర చేస్తుంటే నూజివీడు వద్ద వైసిపి రౌడీ మూకలు శుక్రవారం టిడిపి శ్రేణులపై రాళ్లు విసరడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న లోకేష్ బాబుకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే చూస్తూ ఓర్వలేని వైసిపి నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాదయాత్ర చేస్తున్న వారిపై రాళ్లు విసిరిన వైసిపి నాయకులను , రౌడీమూకలను పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులలను వదిలిపెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులపై పోలీసులు ప్రవర్తించిన తీరు దుర్మార్గమన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి పాదయాత్రపై రాళ్లు రువ్విన వైసిపి రౌడీమూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఫకృద్దీన్

ప్రజాశక్తి-కందుకూరు : శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి గారి సహకారం వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన ఫకృద్దీన్ ఆలీ వైసిపి అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డికి, వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి హదయ పూర్వక కతజ్ఞతలు ఫకృద్దీన్ ఆలీ అహ్మద్ తెలిపారు. పార్టీ పురోభివద్ధికి పటిష్ఠతకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆయన శుక్రవారం ఎంఎల్ఏ మహీధర్ రెడ్డిని ఫకృద్దీన్ ఆలీ కలిసి మర్యాదపూర్వకంగా కలిసి కృజత్ఞతలు తెలిపారు.















బస్సు యాత్రను జయప్రదం చేయండి : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు : ప్రజలను చైతన్య పరిచేందుకు రాష్ట్రంలోని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ ఆధ్వర్యంలో ప్రారంభమైన బస్సుయాత్ర ఈనెల 29న నెల్లూరు నగరానికి చేరు కోనుంది. కందుకూరు నియోజ కవర్గం లోని నాయకులు కార్యకర్తలు సానుభూ తిపరులు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు బస్సు యాత్రకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాల కొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులు ఆదినారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది .ఈ సమావేశానికి పి మాలకొండయ్యతో పాటు సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి సురేష్ బాబు హాజరయ్యారు. మాలకొండయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో మరింత దారుణ పరిస్థితిలో ఉన్నాయని అభివద్ధి కుంటుబడిందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతు న్నారన్నారు. కార్యక్రమంలో సురేష్ బాబు పలు అంశాలపై ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్న అంశాల గురించి నియోజ కవర్గంలో సిపిఐ పోరాటాల వలన ప్రారంభమైన రామాయపట్నం పోర్టు గురించి మాట్లాడారు.ఎ ఐటియూసి నాయకులు ఆనంద మోహన్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఓంకార్ శ్రీనివాసులు, సిపిఐ నాయకులు కొండయ్య, శీను ,శ్రీరామ్మూర్తి, నత్త రాము, హరిబాబు ,మాధవరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాలకొండయ్య

నత్తనడకన నిర్మాణాలు..!

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు పూర్తి చేయడంలో నిలువెత్తు నిర్లక్ష్యం



శిథిలావస్థలో భవనం

ప్రజాశక్తి-కావలిరూరల్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అందరూ మురిసిపోతున్న వేళ మహాత్మాగాంధీ ఒక మాటన్నారు. మన దేశాన్ని మనమే పాలించుకోబోతున్నాం.. మంచిదే కానీ.. మనం గ్రామ స్వరాజ్యం సాధించినప్పుడే దేశానికి అసలైన స్వాతంత్ర్యం వచ్చినట్టని అన్నారు. ఆయన సంకల్పానికి, ఆలోచనలకు అనుగుణంగా గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన అనేది ప్రజలందరికీ చేరువ కావాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామస్థాయిలో సచివాలయం వ్యవస్థ తీసుకొచ్చి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు వలంటరీ వ్యవస్థ ద్వారా గడపగడపకు తీసుకొని పోవాలనే దఢ సంకల్పంతో గ్రామస్థాయిలో సచివాలయలను ఏర్పాటు చేయడం జరిగింది. కావలి మండల పరిధిలోని పలు గ్రామాలలో సచివాలయం నిర్మాణ పనులు న త్త న డ క న సాగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర ఏళ్ళు పూర్తి కావస్తున్న నేటికీ నిర్మాణాలు పూర్తి కాకపోవడం విశేషం. ఈ ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తవుతాయో లేదో అర్థం



బిల్లులందకు ప్రారంభానికి నోచని భవనం



కాని పరిస్థితిలో అటు సచివాలయం సిబ్బంది, ఇటు ఆ గ్రామస్తులు.కావలి నియోజకవర్గ పరిధిలోని సిరిపురం గ్రామంలో సచివాలయం నిర్మాణానికి ప్రభుత్వం 40 లక్షల రూపాయల అంచనాతో సచివాలయం భవనం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పడి నేటికీ నాలుగున్నర ఏళ్ల అవుతున్న ఇప్పటికీ సచివాలయం భవనం పూర్తి కాలేదు. శ్లాబు వేసి ఒకటిన్నర సంవత్సరం అవుతుంది. అల వదిలేశారు. ఏళ్ల గడుస్తున్న ఈ భవనం నేటికి పూర్తి కాకపోవడం విశేషం. పాత కమ్యూనిటీ హాల్ భవనాల్లో చాలీచాలని గదులలో అవస్థలు పడుతూ విధులు నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బంది .

సారాయిపాలెం గ్రామ పంచాయతీలో 40 లక్షల రూపాయలు అంచనాతో ఏర్పాటు చేసిన సచివాలయ భవనకి సకాలంలో నేటికీ పూర్తిస్థాయిలో బిల్లు రాకపోవడంతో ఆగిపోయిన నిర్మాణం పనులు. పాత పంచాయతీ భవనంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బంది.ఆముదలదిన్నె గ్రామ పంచాయతీలో 25 లక్షల రూపాయలతో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. నేటికీ పూర్తిస్థాయిలో బిల్లులు రాకపోవడంతో భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి. రేకుల షెడ్డులో విధులు నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బంది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామని ప్రచార ఆర్భాటాలు చేసే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి ఈ సచివా లయాల పనులను పూర్తి చేసి వాడకంలోకి తీసుకొని రావాలని ఆ గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.



పూజలు చేస్తున్న మహిళలు

వైభవంగా లక్ష కుంకుమార్చన పూజలు

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి మండలంలోని రాజువారి చింతల పాలెం గ్రామంలో శ్రీ విజయదుర్గ ఆస్థానపీఠం ఆలయ శాశ్వత ధర్మ కర్త వాస్తు సిద్ధాంతి శ్రీ పత్తి వీరబ్రాహ్మయ్య స్వామి ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా లక్ష్మీ దేవి లక్ష కుంకు మార్చన పూజలు అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకొని గ్రామంలోని భక్తులు వందలాది మంది అక్కడికి చేరుకొని విజయ దుర్గమ్మ సన్నిధిలో వ్రతంలో పాల్గొని వారి భక్తి భావాన్ని చాటుకొన్నారు పెద్ద ఎత్తున మహిళలు ఆలయం వద్దకు చేరుకోవడంతో ఆ ప్రాంతం అంతా పండుగ వాతావరణం నెల కొంది. ముత్తైదువులు బంగారు యంత్రంపై లక్ష్య కుంకుమార్చన పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు అమ్మవారి పసుపు ,కుంకుమ ,పూలు, గాజలు ,తీర్ధ ప్రసాదాలు స్వకరిం చారు. విచ్చేసిన భక్తులకు ప్రముఖ రియల్టర్ శ్రీనిధి డెవలపర్స్ అధినేత వేముల చెన్నకే శవులు నాయుడు అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మురుగుమయంగా రోడ్లు..!

..నిద్రావస్థలో అధికారులు ..అవస్థల్లో ప్రజలు



మురుగుమయంగా సైడు కాలువ

ప్రజాశక్తి-కావలిరూరల్

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాగా తయారైంది రాజు వారి చింతలపాలెం గ్రామం. అధికారుల పనితీరు స్వచ్ఛతలో రాష్ట్రంలోనే ఎంతో ముందు ఉన్నామంటూ గొప్పలు చెప్పుకుంటూ

ప్రచారాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. వాస్తవ రూపంలోకి వెళితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిలో ఉంది రాజు వారి చింతలపాలెం గ్రామం. ఈ గ్రామంలో సక్రమంగా రోడ్లు, సైడ్ కాలువలు లేకపోవడంతో ఇళ్లల్లో నుంచి వచ్చే మురుగు నీరు, వర్షాలప్పుడు వచ్చే వర్షపు నీరు రోడ్లపై చేరడంతో ఆ గ్రామంలోని ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన ఈ గ్రామంలోని ప్రజల సమస్యలు మాత్రం మారడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు మురుగు నీరు రోడ్లపై చేరుతున్నాయి. రోడ్లన్నీ మురుగు మయం అవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. దోమల బెడద, దుర్వాసనతో గ్రామంలోని ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు ఉన్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కలగా మిగిలిన ఆరో ప్లాంట్ నిర్మాణం ఈ గ్రామంలోని ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ గ్రామంలో ఆరో ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టాలని గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దష్టికి గ్రామస్తులు తీసుకుపోయినట్లు తెలిపారు. ఇప్పటివరకు మా గ్రామంలో ఆరో ప్లాంట్ నిర్మాణం పనులు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



రోడ్డుపై పారుతున్న మురుగునీరు

సమస్యల వలయంలో గిరిజనులు..!



పాడుపడిన బావి



సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెంచలయ్య



మట్టి రోడ్డు ఉన్న దృశ్యం

ప్రజాశక్తి-కావలిరూరల్

సమస్యల వలయంలో సుజాతనగర్ గిరిజన కాలనీ సమస్యల వల యంలో కొట్టుమిట్టాడుతుంది. పట్టణంలోని 36వ వార్డులో ఉన్న సుజాతనగర్ గిరిజన కాలనీ ప్రజలతో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుజాతనగర్ కాలనీ ఏర్పడి సుమారు 40 సంవత్సరాలు అవుతున్న అప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ ఈ కాలనీలోనీ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు వైఫల్యం చెందారని అన్నారు.

ఎన్నికల సమయంలో ఎన్నో వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని గెలిచిన ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు వీరి సమస్యలు పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. ప్రజా ప్రతినిధులుగా గెలిచిన వారికి ఇలాంటి సమస్యలు కనపడకపోవడం విడ్డూరంగా ఉందని ఈ గిరిజన కాలనీకి ఇప్పటికీ ప్రధానమైన రోడ్డు వసతి లేదన్నారు. అటవీ ప్రాంతం కావడంతో వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రుల సమయంలో ప్రజలు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తాగునీటి కోసం మున్సిపల్ అధికారులు ఈ కాలనీలో గతంలో ఎప్పుడో వేసిన రెండు చేతి బోరింగులు సక్రమంగా పనిచేయక శిథిలావస్థకు చేరాయన్నారు. ఉన్న ఒకే ఒక్క బావి కూడా శుభ్రత లేకపోవడంతో నీళ్ల వాడుకోవడానికి పనికి రావడం లేదని చెప్పారు. మున్సిపాలిటీ వారు వేసిన వీధి కుళాయిల ద్వారా రెండు మూడు బిందేల కంటే ఎక్కువ నీళ్ల రావడంలేదని మరికొన్ని వీధి కుళాయిలకు పూర్తిగా నీరు రావడంలేదని తెలిపారు. మున్సిపాలిటీలో భాగమైన ఈ కాలనీ ప్రజలు ఎన్నో సమస్యలు సంవత్సరాల తరబడి ఎదురుకుంటున్నారని ప్రజా సమస్యలు పరిష్క పరిష్కరించాల్సిన మున్సిపల్ అధికారులు గాఢ నిద్రలో ఉన్నారన్నారు. ముఖ్యంగా ప్రజా సంక్షేమమే మా సంక్షేమం అని గడపగడపకు జగనన్న పాలన అందిస్తున్నామని చెబుతూ తిరుగుతున్న ఎమ్మెల్యేకి ఇలాంటి సమస్యలు కనపడలేదా అని అన్నారు. పేదలు నివసించే ఇలాంటి కాలనీలు అభివద్ధి చేయలేని ప్రభుత్వం ప్రజాప్రతినిధులు మాది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ తిరుగుతుంటే ప్రజలు నమ్మే స్థితిలో ఉన్నారా అని అన్నారు.

అంతేకాకుండా పట్టణంలో మరికొన్ని కాలనీలు అభివద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం కల్పించుకొని పలు సమస్యలతో సతమతమవుతున్న సుజాతనగర్ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె. చెన్నయ్య, తలపల రత్నం, మేడ వెంకటేశ్వర్లు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



మరమ్మతులకు నోచని తాగునీటి బోరు

ప్రజాశక్తి ప్రస్థానం మహోజ్వలం

ఏదైనా ఒక ఉద్యమం అది స్వాతంత్ర్య పోరాటం కావచ్చు, విప్లవ కార్యాచరణ కావచ్చు. అలాంటి సమయాలలో ప్రతి దేశంలోనూ పత్రికలు విశిష్ట పాత్రను పోషించాయి. అందుకే వాటి పాత్ర గురించి లెనిన్ ఇలా అన్నారు. ' పత్రిక సమిష్టి ఆందోళన కారుడు మాత్రమే కాదు... సమిష్టి ఉద్యమ నిర్మాత కూడా'.

భారతదేశంలో అభ్యుదయ భావాలు-పత్రికలు

భారతదేశంలో సోషలిస్టు భావాల్ని ప్రచారం చేయటానికి మొట్టమొదటిగా 'సోషలిస్టు' అనే వారపత్రిక 1922 ఆగుస్టు 5న ప్రారంభమైంది. మన స్వాతంత్ర్య ఉద్యమంలో కాన్పూరు కుట్రకేసు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనాన్ని రేకెత్తించింది. సరిగ్గా ఆ కాలంలోనే కమ్యూనిస్టు భావాలు దేశం నలుమూలలకూ వ్యాపించటం ప్రారంభమయింది.

సోషలిస్టు భావాల వ్యాప్తికి దేశంలో రహస్యంగా ప్రచురింపబడిన పత్రికలు, పుస్తకాలతో పాటు, ఇంగ్లండ్ నుండి రహస్యంగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పోలీసుల కన్నుగప్పి పత్రికలు, పుస్తకాలు వచ్చేవి. ఈ సారస్వతం యువకులకూ, విద్యార్థులకూ అమృత సమానంగా ఉపకరించేవి.

1934-39 మధ్యకాలంలో మద్రాసు నుండి వెలువడిన 'న్యూఏజ్' ఆంగ్ల మాసపత్రిక దక్షిణ భారతదేశంలో, 1937లో పి.సి.జోషి సంపాదకత్వంలో బొంబాయిలో ప్రారంభించబడిన 'నేషనల్ ఫ్రంట్' వారపత్రిక కమ్యూనిస్టు ఉద్యమంతోపాటు ప్రజాసంఘాల నిర్మాణానికి కూడా ఎంతగానో తోడ్పడింది.

ఆంధ్రలో 1933 తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైంది. అభ్యుదయ భావాలను ప్రచారం చేసేందుకు 1937లో 'నవశక్తి' వారపత్రిక ప్రారంభించబడింది.

రెండో ప్రపంచయుద్ధం 1939లో ప్రారంభమైంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రిటన్‌తోపాటు భారతదేశాన్ని కూడా యుద్ధంలోకి దించారు. ఆ కాలంలో బ్రిటిష్ చర్యను విమర్శించిన పత్రికలు క్రూరంగా అణచివేయబడ్డాయి. 'నేషనల్ ఫ్రంట్' వారపత్రికతోపాటు, వివిధ భారతీయ భాషల్లో ముద్రింపబడే పత్రికలన్నీ నిషేధింపబడ్డాయి. తర్వాత వివిధ రాష్ట్రాల మధ్య సంధానకర్తగా, 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్లంలో మాసపత్రిక ప్రచురించబడింది. ఆ కాలంలో ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వివిధ భాషల్లో రహస్య పత్రికలు పరిమిత స్థాయిలోనైనా నడిచాయి. ఆంధ్రదేశంలో 'స్వతంత్ర భారత్' ఒకటి.

జాతీయ, అంతర్జాతీయ మార్పుల దృష్ట్యా 1942లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడింది. ఆంధ్రలో ప్రజాశక్తి వారపత్రిక వెలువడింది. 1945లో అది దినపత్రికగా ప్రచురించబడింది.

1948-52 మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి తీవ్ర నిర్బంధ విధానానికి గురయింది. కమ్యూనిస్టులు పని చేసే పత్రికలను కూడా ప్రభుత్వం నిషేధించింది. నిర్బంధ కాలంలో బొంబాయి నుండి గుజరాతీ, మరాఠీ భాషల్లో 'మషాల్' పేరుతో దినపత్రికలు వెలువడ్డాయి. కొన్ని మాసాల తర్వాత అవి నిషేధించబడ్డాయి. తర్వాత 1949-51 మధ్యకాలంలో మరాఠీభాషలో 'యుగంతర్' గుజరాతీ భాషలో 'జై గుజరాత్' వారపత్రికలు వెలువడ్డాయి.

1952 తర్వాత

1952 నుండి తిరిగి కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా పనిచేయసాగింది.. దేశవ్యాపితంగా వివిధ భాషల్లో పత్రికలు ప్రారంభించబడ్డాయి. ఆంధ్రాలో 'ప్రజాశక్తి' 'మళయాళంలో దేశాభిమాని', బెంగాల్‌లో 'స్వాధీనత' అలాంటి పత్రికలే.

ఉత్తేజకర స్మృతులు

బొంబాయి నుండి వెలువడే పత్రిక 'నేషనల్ ఫ్రంట్' ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే నిషేధింపబడింది. ఆ తర్వాత 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్ల మాసపత్రిక రహస్యంగా ప్రచురించబడింది. పోలీసులు బొంబాయిలో దీనికి పెద్ద ప్రెస్ ఉండేదని భావించేవారు. కానీ ఒక చిన్న ప్రెస్ మాత్రమే ఉండేది. ఆ ప్రెస్ కోసం రెండున్నర సంవత్సరాల కాలం పోలీసులు బొంబాయి నగరమంతా గాలించారు. కాని ప్రెస్ స్థావరం దొరకలేదు. అలా అడుగడుగునా ఆపదల్ని ఎదుర్కొంటూ ప్రాణసమానంగా ప్రెస్‌ను కాపాడుకోవాల్సి వచ్చేది. ఆ రోజుల్లో బెంగాల్, పంజాబ్, ఆంధ్ర తదితర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది యువకులు కంపోజిటర్స్‌గా ఆ ప్రెస్‌లో పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆంధ్రదేశానికి చెందిన వెంకటేశ్వరరావు అనే కంపోజిటర్ రహస్య ప్రెస్‌లో పనిచేస్తూ మృతి చెందాడు. పత్రికల్లో పనిచేయటానికి, త్యాగాలు చేయటానికి, ఆ రోజుల్లో ఎంతోమంది ఉత్సాహపడుతూ ఉండేవారు. ఎడిటర్లు, వర్కర్లు అందరూ పూర్తికాలం అదే పనిగా ఉన్న వారే. అదేవిధంగా వేతనాలలో కూడా వ్యత్యాసాలు ఉండేవి కావు. ప్రతి ఒక్కరికీ రు.25/-లు వేతనం ఇవ్వబడేది. కుటుంబం ఉన్నవారికి మాత్రం అదనంగా రు.30/-లు అలవెన్సు ఇవ్వబడేది. ప్రెస్‌లో పనిచేసేవారిలో పెక్కుమంది బ్రహ్మచారులుగా ఉండేవారు. పని ఒత్తిడిగా ఉండటం వల్ల ఆ రోజుల్లో రెండు షిఫ్టులు నిర్వహింపబడేవి. అవసరం అయినప్పుడు సిబ్బంది రోజుకు 20 గంటలు పనిచేసేవారు.

ప్రెస్‌పై దాడి - వీరోచిత ప్రతిఘటన

1945 జనవరిలో బొంబాయిలో కాంగ్రెస్‌వాళ్లు జనాన్ని రెచ్చగొట్టి పత్రిక ప్రెస్‌పై దాడి చేయించారు. ప్రెస్‌లోని ప్రతి ఒక్క కార్మికుడూ వీరోచితంగా నిలబడి ప్రతిఘటించారు. దాడిచేసిన మూక వందరెట్లు ఉన్నా కార్మికులు చలించలేదు. తరిమితరిమి కొట్టారు. దాదాపు



వి.ఆర్.బొమ్మారెడ్డి

కార్మికులందరికీ ఆ ప్రతిఘటనలో దెబ్బలు తగిలాయి. అయినా నిలబడి ఎదుర్కొన్నారు. దుండగుల దాడిలో అచ్చుయంత్రం దెబ్బతిన్నది. న్యూస్‌ప్రింట్ కాల్చివేయబడింది. అయినా పత్రిక ఆగిపోలేదు. మరో ప్రెస్‌లో రాత్రింబవళ్లు పనిచేసి రెండు వారాలపాటు పార్టీ పత్రికలు ముద్రింపబడ్డాయి. అటు తర్వాత కూడా కాంగ్రెస్‌వాదులు పెక్కుసార్లు ప్రెస్‌పై దాడిచేశారు. ఒకసారి బాంబు కూడా విసిరారు. 1950లో ప్రజాశక్తి మేనేజర్ నాగులపల్లి కోటేశ్వరరావును అరెస్టుచేసి రాజమండ్రివద్ద కాల్చి చంపారు.

ఆంధ్రలో పత్రికలు

ఆంధ్రలో ప్రచురించబడిన అభ్యుదయ, కమ్యూనిస్టు పత్రికలకు కూడా ఉజ్వల చరిత్ర ఉంది. ఎన్నో నిర్బంధాలు... ఎన్నో ఆటుపోట్లు.. ఎంతో దమనకాండ.. వాటన్నింటినీ త్యాగదీక్షతో.. ఆశయబలంతో ఎదుర్కొని ఇక్కడ కూడా పత్రికలు ప్రచురించాల్సి వచ్చింది.

ఉప్పు సత్యాగ్రహం అనంతరం అనేకమంది యువకులు, టెర్రరిస్టు భావాలుగల వారు సోషలిజం వైపుకు ఆకర్షింపబడ్డారు. తత్ఫలితంగా కొన్ని పత్రికలు వామపక్ష రాజకీయాలతోపాటు, సోషలిస్టు భావాలను అవి స్పష్టంగా ప్రచారం చేయనారంభించాయి. 1935 ప్రాంతంలో 'ప్రభ' అనే పక్షపత్రిక అతివాద భావాలను, కొంతవరకు సోషలిస్టు భావాలను వ్యాప్తిలోకి తెచ్చింది.

'నవశక్తి'

అయితే... సోషలిస్టు పత్రికగా ఆంధ్రదేశంలో మొట్టమొదటిసారిగా ప్రచురింపబడిన పత్రిక 'నవశక్తి'. 1937, డిసెంబర్ 15న రాజమండ్రి నుండి ఆ తర్వాత విజయవాడ నుండి నడపబడింది. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధంలో ఉంది. కొన్నాళ్లు రాజమండ్రి నుండి నడిచిన నవశక్తి ఆ తర్వాత విజయవాడ నుండి వెలువడింది.

నవశక్తి త్రిపుర కాంగ్రెస్ సంచిక భారత జాతీయోద్యమాన్ని మార్క్సిస్టు దృక్పథంతో సింహావలోకనం చేసింది. అలాగే రష్యన్ సంచిక సోవియట్ విజయాలను వివిధ వ్యాసాలలో వివరించింది. పై రెండు ప్రత్యేక సంచికలు దేశభక్తుల్ని ఎంతగానో ఆకర్షించి, వారు కమ్యూనిజంవైపు మొగ్గటానికి తోడ్పడినాయి.

రెండో ప్రపంచయుద్ధం ఆరంభం కాగానే నిర్బంధ విధానం తీవ్రమైంది. దాన్ని ముందుగానే పసికట్టి పత్రికకు సంబంధించిన ప్రెస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ముందే జాగ్రత్తలు తీసుకొని నాయకులతో పాటు సంపాదకులు కూడా అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు.

రహస్య పత్రికగా 'స్వతంత్ర భారత్'

1939-42 మధ్యకాలంలో 'స్వతంత్ర భారత్' అనే పత్రిక రహస్యంగా ప్రచురించబడింది. ఆ పత్రిక దగ్గర ఉంటే జైలుశిక్ష పడే రోజులవి. అయినా అనేకమంది ఆ పత్రికను చదివేవారు..

ప్రజాశక్తి వారపత్రిక

1942 జూన్‌లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడటంతో నాయకులు చాలామంది అజ్ఞాతవాసం నుండి, జైళ్ల నుండి బయటకి వచ్చారు. ఆ స్థితిలో 1942, జూన్ 17న ప్రజాశక్తి వారపత్రికగా అవతరించింది. అధికార రీత్యా కమ్యూనిస్టు పత్రికగా పేర్కొనబడిన మొదటిపత్రిక ప్రజాశక్తి. ఆ విధంగా రెండున్నర సంవత్సరాలపాటు వారపత్రికగా ప్రజాశక్తి నడిచింది.

దినపత్రికగా ప్రజాశక్తి

ఇప్పటివలె కాక ఆనాడు ఒక కమ్యూనిస్టులు పనిచేసే దినపత్రిక ప్రచురణకు ప్రభుత్వ అనుమతి పొందాలంటే చాలా కష్టమైన పని. దానికితోడు దినపత్రికకు అవసరమైన సిబ్బందిని, యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవటానికి తగిన వనరులు, డబ్బు కూడా అవసరం. దినపత్రిక నిధికి పిలుపు ఇవ్వగానే సామాన్య ప్రజలు, పార్టీ అభిమానులెందరో విరాళాలందించారు. అభ్యుదయ యువకవులు సంపాదకవర్గంలో పనిచేయటానికి తమ సంసిద్ధత వెల్లడించారు. ప్రఖ్యాత చిత్రకారుడు, కవి, నవలాకారుడు అయిన అడవి బాపిరాజు ఉత్తేజితుడై తనంతతానుగా ప్రజాశక్తి ముఖచిత్రానికి అక్షరాలు రాసి పంపారు.

1945 డిసెంబర్ 3న ప్రజాశక్తి దినపత్రిక తొలి సంచిక విజయవాడ నుంచి వెలువడింది. ఆ విధంగా తెలుగునాట శ్రామికుల వాణిగా, అభ్యుదయ భావాల పతాకంగా ఉంది. ఆధునిక సౌకర్యాలు లేని ఆనాడు, విజయవాడలో దినపత్రిక నడపాలంటే అంత సులువైన పనికాదు. సంపాదకవర్గంలో చేరిన వారెవరికీ దినపత్రికలోఅంతకుముందు పనిచేసిన అనుభవం లేదు. దీక్ష, ఉత్సాహమే వారికున్న పెట్టుబడి. వివిధ ప్రజా ఉద్యమాల్లో పనిచేసే కార్యకర్తలే ఎక్కడికక్కడ పత్రికా విలేకరులుగా పనిచేసేవారు.

ప్రజలిచ్చిన విరాళాలతో, కాట్రగడ్డ సోదరుల తోడ్పాటుతో మొగల్‌రాజపురంలో 'ప్రజాశక్తి నగర్' వెలిసింది. అక్కడే పత్రికలో పనిచేసేవారు కాపురాలుండేవారు. అభిమానులకు ప్రజాశక్తినగర్ యాత్రాస్థలంగా ఉండేది. ఎన్ని ఇబ్బందులెదుర్కోవాల్సి వచ్చినా ప్రజాశక్తి తెలుగు పత్రికా ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని పొందగలిగింది.

1948లో కమ్యూనిస్టు ఉద్యమంపై నిర్బంధకాండ ప్రారంభమైంది. పత్రికా కార్యాలయంపై పలుమార్లు పోలీసుదాడులు జరిగాయి. చివరికి నిర్బంధకాండ తీవ్రతరమైంది. పత్రిక ముద్రణాలయాన్ని, ప్రచురణల్ని, గ్రంథాలను పోలీసులు దాడిచేసి నాశనం చేశారు. ఆ విధంగా 1948 ఏప్రిల్ 22 తేదీలో ప్రజాశక్తి మూతపడ్డది.

రహస్య కాలంలో పత్రికలు

ప్రభుత్వ క్రూర నిర్బంధకాండలో... పాశవిక దాడుల్లో చాలామంది నాయకులు జైళ్లలో మగ్గవలసి వచ్చింది. వేలాదిమంది కాల్చివేయబడ్డారు. చిత్రహింసలకు గురిచేయబడ్డారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీ సందేశాన్ని ప్రజలకు వేర్వేరు రూపాల్లో అందించటానికి కొన్ని పత్రికలు కృషిచేశాయి. జనత, సందేశం, జనవాణి పత్రికలు అలా నడుపబడ్డాయి.

తిరిగి ప్రజాశక్తి ప్రచురణ

1951 ఆగస్టు నుండి నిర్బంధకాండ కొంతవరకు సడలింది. ప్రధాన నాయకులంతా ఇంకా జైలులోనూ, అజ్ఞాతవాసంలోనూ ఉండగానే 1951 నవంబర్ 21వ తేదీ నుండి ప్రజాశక్తి వారపత్రిగా వెలువడటం ప్రారంభమైంది. 1952 జనరల్ ఎన్నికల సందర్భంగా ద్వైవారపత్రికగా వెలువడింది.

'విశాలాంధ్ర' ప్రారంభం

ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు ముఖ్య నాయకులంతా బహిరంగంగా రావటంతో తిరిగి దినపత్రిక ప్రచురించాలని, ఆంధ్ర రాష్ట్రాన్నే గాక విశాలాంధ్రను కూడా సాధించాలనే లక్ష్యంతో దినపత్రికకు 'విశాలాంధ్ర' పేరు పెట్టారు ఆ విధంగా 1952 జూన్ 22న దినపత్రిక అవతరించింది.

మరో మజిలి - జనశక్తి దినపత్రిక

జైలు నుండి నాయకులంతా బయటికి వచ్చిన తర్వాత రానున్న జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జనశక్తిని దినపత్రికగా తీసుకురావాలని నిర్ణయించారు. ఆ విధంగా 1966 సెప్టెంబర్ ఒకటిని జనశక్తి దినపత్రికగా ప్రచురణ ప్రారంభమైంది.

ప్రజాశక్తి పునర్వికాసం

తరువాత1968 జులై 28న 'ప్రజాశక్తి' వారపత్రికగా పునరుద్ధరింపబడింది. 13 సంవత్సరాలపాటు ప్రజాశక్తి వారపత్రికగా, ద్వైవారపత్రికగా, ఎన్నికల సందర్భంలో దినపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటి నుండి ప్రజాశక్తి తిరిగి దినపత్రికగా పునఃప్రారంభమై అప్రతిహతంగా ముందుకు సాగుతోంది.



ప్రజాశక్తికి శుభాకాంక్షలు
43rd Anniversary
Prajasakti Telugu Daily
ప్రజా సమస్యలపై నిరంతరం
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో...
శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి గారు
శాసనసభ్యులు -కందుకూరు , నెల్లూరు జిల్లా
వి.రాము
ఎం.ఎ.ఓ.
మరియు సిబ్బంది
మండల వ్యవసాయ శాఖ కార్యాలయం
కందుకూరు – ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా



ప్రతి అక్షరం ప్రజల పక్షంగా .. అక్షరసమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవంశుభాకాంక్షలు
2023 ఎస్ఎస్‌సి ఫలితాలలో అద్భుత
విజయాలు సాధించిన మా
సెయింట్ జోసఫ్
చిన్నారులకు
హృదయపూర్వక
అభినందనలు..
T.Yogita Sai Ramya
588 / 600
K. Lokakruthi
585 / 600
CELEBRATING 30 SUCCESSFUL YEARS
Excellence
Hard Work
Dedication
సెయింట్ జోసఫ్స్
ఇంగ్లీష్ మీడియం హై స్కూల్
నర్సరీ నుండి 10వ తరగతి వరకు
సింగరాయకొండ – ఉలవపాడు
SAINT JOSEPH'S HIGH SCHOOL
GROW FOSTER
SINGARAYAKONDA - ULAVAPADU



ప్రజాశక్తి కి శుభాకాంక్షలు
43rd Anniversary
Prajasakti Telugu Daily
ప్రతి అక్షరం ప్రజలపక్షం నినాదంతో..
ప్రతి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి పథంలో
పయనించాలని కోరుకుంటూ...
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
R.S.N.S
గుడ్లూరు, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.



ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
43వ వార్షికోత్సవం
మా ప్రత్యేకతలు ...
సంపూర్ణ విద్యకు సరైన నిర్వచనం ! అద్భుత ఫలితాలకు అసలైన నిదర్శనం !!
అందుబాటు ఫీజులు, అత్యుత్తమ విద్యాబోధన
పిల్లల ఇష్టాఇష్టాల్ని, సామర్థ్యాలను గుర్తించి విద్యాబోధన
ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యాబోధన
విద్యార్థులకు ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులతో పాటు ప్లే గ్రౌండ్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాలు కలవు.
తల్లిలాంటి శిక్షణ
తండ్రి లాంటి రక్షణ
వ్యాన్ సౌకర్యం కలదు
కరస్పాండెంట్:
టి. అరుణా చంద్ర
విద్య ! విజ్ఞానం !! క్రమశిక్షణ !!!
చంద్ర
ఇంగ్లీష్ మీడియం హై స్కూల్
(ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థ)
సోమేశ్వరపురం, బోగోలు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.



ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 43వ వార్షికోత్సవం
ప్రజాశక్తి కి
శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా రాస్తూ.. సమాజ శ్రేయస్సుకై
నిరంతరం అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవం
సందర్భంగా సిబ్బందికి, జర్నలిస్టు మిత్రులకు
శుభాకాంక్షలతో...
వడ్లమాని నరసింహా నాయుడు
బాడగుడిపాడు గ్రామం, దగదర్తి (మం), ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా



శుభాకాంక్షలతో..
43rd Anniversary
Prajasakti Telugu Daily
ప్రభుత్వ సంక్షేమ పథకాలను
అర్హులందరికీ అందేలా
ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య
వారధిలా కృషి చేస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
జర్నలిస్టు మిత్రులకు
హృదయపూర్వక
శుభాకాంక్షలతో...
నిమ్మల చెంచయ్య
తహశీల్దార్
దగదర్తి – ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా